www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# ప్రజా విశ్వంభర

అక్షరం సాక్షిగా...

శనివారం, జూలై 12, 2025 | RNI No : TGTEL/25/A1676 | సంపుటి : 1 | సంచిక : 08 | పేజీలు : 12 | వెల : 5/- | తెలంగాణ / ఆంధ్రప్రదేశ్

V3 NEWS

డా॥ కాచం సత్యనారాయణ CMD



www.vishvambhara.com తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర

# గాంధీ భవన్లో అంబరాన్నంటిన సంబరాలు



విశ్వంభర, హైదరాబాద్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధుల సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా చారిత్రాత్మక నిర్ణయం కోసం కృషి చేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులందరికి బీసీ నేతలు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సంబరాలలో మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, చైర్మన్ లు నూతి శ్రీకాంత్, మెట్టు సాయి, ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీష్, అల్లం భాస్కర్, గజ్జి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి సన్నిధిలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



విశ్వంభర, హైదరాబాద్: బోనాల ఉత్సవాల సందర్భంగా సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయన సతీమణి . కుటుంబ సమేతంగా అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. శుక్రవారం గవర్నర్ సతీమణి అమ్మవారికి బోనం సమర్పించారు. అనంతరం పట్టు వస్త్రాలు అమ్మవారికి గవర్నర్ సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన, దేవదాయ శాఖ కమిషనర్ ఐ వెంకటరావు, ఆలయ ఈవో మనోహర్ రెడ్డి గవర్నర్ దంపతులకు ఘనస్వాగతం పలికారు. గవర్నర్ రాకతో నార్త్ జోన్ డిసిపి రష్మి పెర్మల్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బీసీ రిజర్వేషన్లను స్వాగతిస్తున్నాం



విశ్వంభర, హైదరాబాద్: స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ జన సమితి స్వాగతిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ అన్నారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నర్సయ్యతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పల్లె వినయ్ మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం 32 నుంచి 18 శాతానికి రిజర్వేషన్లను తగ్గిస్తే రేవంత్ రెడ్డి సర్కారు ఏకంగా 42 శాతం పెంచడాన్ని హర్శిస్తున్నామని అన్నారు. ఈ రిజర్వేషన్ల అమలు ద్వారా తెలంగాణ ప్రాంతంలో సామాజిక న్యాయం జరుగుతుందని, సామాజిక తెలంగాణ దిశగా కొనసాగడానికి అవకాశం ఉంటుందన్నారు . ఈ రిజర్వేషన్లు అమలు కోసం తెలంగాణ జన సమితి తో పాటు పలు సంఘాలు, బీసీ సంఘాలు అలుపెరగని పోరాటం చేశాయని, ఈ పోరాట ఫలితమే రిజర్వేషన్ల అమలు అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్ ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ధారసత్యం, ఆఫీస్ ఇన్చార్జి హనుమంత్ రెడ్డి, నగర నాయకులు హనుమంతు గౌడ్ ,లక్ష్మణ్, జైపాల్ రెడ్డి ,మాణిక్యం ,సురేష్, సుధాకర్, గోవింద్ ,రాజు, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారుద

# వైశ్య రాజకీయ రణభేరి పోస్టర్ ఆవిష్కరణ



విశ్వంభర, హైదరాబాద్: వైశ్య రాజకీయ రణభేరి పోస్టర్ ను ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఆగస్టు 3న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి తప్పక హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్తా, భుక్క ఈశ్వరయ్య, కోదుమూరి దయాకర్, శ్రీనివాస్, కొత్త రవి, రమేష్, శ్రవణ్, ప్రవీణ్, రాజు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# వైశ్య రాజకీయ రణభేరి పోస్టర్‌ను ఆవిష్కరించిన మహేష్ కుమార్ గౌడ్



విశ్వంభర, హైదరాబాద్: వైశ్య రాజకీయ రణభేరి పోస్టర్ ను గాంధీభవన్ లో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో వైశ్య వికాస వేధిక ఫౌండర్ చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్తా, భుక్క ఈశ్వరయ్య, కోదుమూరి దయాకర్, శ్రీనివాస్,కొత్త రవి, రమేష్, శ్రవణ్, ప్రవీణ్, రాజు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ



విశ్వంభర, వికారాబాద్ : మర్పల్లి మండలం, తుమ్మలపల్లి గ్రామపంచాయతి కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ కిరణ్ కుమార్ సార్, తుమ్మలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నే పాండు, రాజు పటేల్, జి పాపయ్య, డి రమేష్, పి సతీష్, ఎన్ ప్రశాంత్, నరేష్, నాగేష్, ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్, జిలాని, బి స్వాతి, డి అరుణ, బిచ్చపా తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు బీఆర్ఎస్ పార్టీకి, కవితకు ఏం సంబంధం?

**42 శాతం రిజర్వేషన్లతో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి నిరూపితమైంది**
**బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోంది**
**ఎమ్మెల్సీ కవిత పై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఫైర్**

విశ్వంభర, హైదరాబాద్ : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని,ఈ చారిత్రాత్మక నిర్ణయం వెనుక ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయం ఉందన్నారు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.రాహుల్ గాంధీ ఆశయాన్ని నెరవేర్చిన అగ్రవర్ణానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రివర్గ సభ్యుల కృషి అభినందనీయ మన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే, ఆ ఘనతను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీసుకోవడం ఏమిటని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కు బీఆర్ఎస్ పార్టీకి, కవితకు ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. తాము చేసిన పనికి ఆమె క్రెడిట్ తీసుకోవ డం ఏమిటని నిలదీశారు.కవితను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ పదేళ్లు ఏం చేశారో చెప్పకుండా ఆమె బీసీ పాట



పాడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ గాంధీ అజెండా, రేవంత్ రెడ్డి నిబద్ధత అని ఆయన స్పష్టం చేశారు.

# బోనాల ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్**

విశ్వంభర, హైదరాబాద్: బోనాల ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి తగిన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. శుక్రవారం సీపీ సీవీ ఆనంద్, జీహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్‌తో కలిసి లాల్ దర్వాజా సింహవాహిని ఆలయ శిఖర పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగాసీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం హైదరాబాద్ నగర కొత్వాల్‌ను శిఖరపూజ, ధ్వజారోహణ కార్యక్రమాలకు ఆహ్వానించడం ఆలయ కమిటీకి ఆనవాయితీగ వస్తుందన్నారు. లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి దేవాలయం ఎంతో చరిత్ర కలిగిన ఆలయం. 1908 సంవత్సరంలో భారీ వర్షాల కారణంగా నగరంలో మూసీ నదిలో వరదలు భారీగా పెరిగిపోయాయి. ప్లేగు వ్యాధితోపాటు అంటు వ్యాధులు సైతం పెరుగుతూ 50 వేల మంది ప్రాణాలని బలిగొన్నాయి. పరిస్థితి చేయి దాటిపోతున్న తరుణంలో నాటి నిజాం మీర్ మహబూబ్ అలీ ఖాన్ లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆ తర్వాత మూసీ నదిలో వరదలు, వ్యాధులు



తగ్గుముఖం పట్టాయి. అప్పటి నుండి ఆషాఢమాసంలో బోనాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. సుమారు 120 సంవత్సరాలుగా అదే ఆనవాయితీని కొనసాగిస్తూ ఇక్కడ బోనాల పండుగలు నిర్వహిస్తున్నారని కమిషనర్ పేర్కొన్నారు. ఆలయ కమిటీ అందరి సమన్వయంతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా అన్ని రకాల బందోబస్తు ఏర్పాట్లు చేసిందని సీపీ తెలిపారు. అన్ని శాఖలతో సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టామని, హైదరాబాద్ సౌత్ జోన్ పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారని, అదనంగా బయట నుండి పోలీస్ సిబ్బందిని రప్పిస్తున్నామని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పోలీస్ శాఖకు సహకరించాలని కమిషనర్ కోరారు. పోలీస్ తరపున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని, బోనాల సందర్భంగా జేబు దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు, ఈవ్ టీజింగ్ వంటివి జరగకుండా క్రైమ్ విభాగం పోలీసులతో, షీ టీమ్ బృందాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్, కె. అపూర్వ రావు, డీసీపీ స్నేహ మెహ్రా, ట్రాఫిక్ డీసీపీ ఆర్. వెంకటేశ్వర్లుతో పాటు ఇతర అధికారులు, ఆలయ కమిటీ చైర్మన్ బి. మారుతీ యాదవ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు ఆలయ ప్రతినిధులు అధికారులకు సాదర స్వాగతం పలికి శిఖర, ధ్వజారోహణ పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌కు ఘన స్వాగతం పలికిన సీఎస్,డీజీపీలు







విశ్వంభర, హైదరాబాద్ : రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన భారత సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ కు శుక్రవారం సాయంత్రం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఘన స్వాగతం పలికారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ తో పాటు సుప్రీం కోర్ట్ జడ్జి జస్టిస్ పగిడిగంటం నర్సింహా లకు రాష్ట్ర హై కోర్టు ఆక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ తోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు, డీజీపీ డా. జితేందర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, సైబరాబాద్ సి,పై మొహంతి,ఏ.జి. సుదర్శన్ రెడ్డి తదితరులు ఘనస్వాగతం పలికారు.

# ఎన్నికల్లో గొడవలు పెట్టుకోవద్దు

విశ్వంభర, సిద్దిపేట: స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని.. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయని రూరల్ ఎస్ఐ రాజేశ్ అన్నారు. ఎన్నికలను అడ్డం పెట్టుకుని గొడవలు పెట్టుకోవద్దని చెప్పారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. గ్రామ వీపీవో రాజు, సిబ్బందితో కలిసి రూరల్ మండలంలోని పుల్లూరు గ్రామస్తులకు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సైబర్, సీసీ కెమెరాల ఏర్పాటు, గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల నివారణపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ ప్రజల రక్షణ, సెన్సాఫ్ సెక్యూరిటీకి సీసీ కెమెరాలు ముఖ్యమని చెప్పారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని.. గంజాయి,



డ్రగ్స్, మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని చెప్పారు. గతంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పని చేయడం లేదని తెలిపారు.పిల్లలు ఏం చేస్తున్నారనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని.. గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులకే ఉంటుందని తెలిపారు. ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామంలో బెల్ట్ షాపులు నడపొద్దని కోరారు. సైబర్ బారిన పడితే 1930నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైన అనుమానాస్పదంగా కనిపిస్తే డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ పరమేశ్వరి, కానిస్టేబుల్ మల్లేశం, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పద్మశాలి చేనేత కార్మిక లోకం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలి

**-రాపోలు వీర మోహన్**



విశ్వంభర, హైదరాబాద్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ సమావేశంలో బిసి లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చేసిన విధానాన్ని తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ చర్య వల్ల యావత్ తెలంగాణ పద్మశాలి సమాజానికి పిలుపు ఇస్తూ రాష్ట్రం లో ప్రతి గ్రామ గ్రామాన పద్మశాలి చేనేత కార్మిక లోకం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి మన ఉన్నతిని తెలియచేయాలని కోరారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలి సంఘాల నాయకులు జాతిని చైతన్యం చేసే దిశగా అడుగులు వేయాలని కోరారు. తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ కూడా రాష్ట్రం లో అన్ని జిల్లాల్లో పర్యటించి జాతిని జాగృతం చేస్తానని రాపోలు వీర మోహన్ ప్రకటించారు. వార్డు మెంబర్లు మొదలుకొని సర్పంచులు, ఎంపీటీసీ లు, జెడ్పీటీసీ లు వరకు అవకాశం ఉన్న ప్రతి చోట పోటీలో నిలబడాలని కోరారు. తప్పకుండా జాతిని చైతన్యం చేసే విషయం లో వర్గ వైషమ్యాలు లేకుండా కృషి చేయాలని పద్మశాలి నాయకులను కోరారు.

# పేదల సొంతింటి కల సాకారం



విశ్వంభర, సిద్దిపేట: పేదల సొంతింటి కలను నిజం చేస్తున్నామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూజల హరికృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఒకటో వార్డులో పార్టీ నాయకులు మేరుగు రాజు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పూజల మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని, అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింప చేస్తామన్నారు. మొదటి విడతలో పేరు రాని అర్హులైన ప్రతీ ఒక్కరికి రెండో విడతలో న్యాయం చేస్తామని హామీనిచ్చారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందన్నారు. 200యూనిట్ల కరెంటుతో పాటు, 500రూపాలకే సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు, రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, కలీముద్దీన్, డీసీసీ మహిళ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపిక్రిష్ణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రెసిడెంట్ వాహబ్, ఎన్ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రషద్, కొత్త మహిపాల్ రెడ్డి, ఎర్ర మహేందర్, చెంది శ్రీనివాస్ ముదిరాజ్, సాయిప్రతాప్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# ప్రజా విశ్వంభర

అక్షరం సాక్షిగా...

శనివారం, జూలై 12, 2025 | RNI No : TGTEL/25/A1676 | సంపుటి : 1 | సంచిక : 08 | పేజీలు : 12 | వెల : 5/- | తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా|| కాచం సత్యనారాయణ
CMD

## హైదరాబాద్ కేంద్రంగా
# 200 అమెరికా కంపెనీలు

- అమెరికాలో తెలుగు భాష వేగంగా వృద్ధి చెందుతోంది
- అమెరికా-తెలంగాణ మధ్య వాణిజ్య బంధాల మెరుగుదలకు ప్రయత్నిస్తున్నాం
- 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు అమెరికన్ల మద్దతు కావాలి
- భారత్-అమెరికా దౌత్య సంబంధాలు 1947లో ప్రారంభమయ్యాయి
- నేటి వరకు రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, విద్య, సాంకేతిక రంగాల్లో మరింత ధృఢంగా మారాయి
- రెండు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయాలి
- అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** హైదరాబాద్‌లో జరిగిన అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోసీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగరంలోని తాజ్ కృష్ణ హెూటల్‌లో జూలై 4న అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ(249వ వార్షికోత్సవం) వేడుకలను శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అమెరికాకు స్వాతంత్ర్యం వచ్చాక ప్రపంచం పూర్తిగా మారిందని అన్నారు. భారతదేశం, అమెరికా మధ్య దౌత్య సంబంధాలు 1947లో ప్రారంభమై.. నేటి వరకు రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, విద్య, సాంకేతిక రంగాల్లో మరింత ధృఢంగా మారాయని అన్నారు. అమెరికాతో తెలుగు ప్రజలకు స్నేహపూర్వక

మిగతా 5లో...

## జాగృతి రైల్ రోకో నిరవధిక వాయిదా

- సర్కార్ కు వారం గడువు
- హైకోర్టులో కేవియట్ వేసి బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ ఇవ్వాలి
- రిజర్వేషన్ల పెంపు బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలిపి ఆర్డినెన్స్ ఇవ్వాలి
- ఆర్డినెన్స్ పాస్ చేసేలా బీజేపీ రాష్ట్ర నేతలు చొరవ తీసుకోవాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



వివరాలు 5లో

## జూలై 14న నూతన రేషన్ కార్డులు పంపిణీ

- తిరుమలగిరిలో సీఎం చేతుల మీదుగా ప్రారంభం
- ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తుంది
- భారతదేశంలోని ఏ రాష్ట్రము చేయని బీసీ కులగణన విజయవంతం చేశాం
- బీసీలకి స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం అమలు కొరకు చట్టం తెచ్చాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**విశ్వంభర, నల్లగొండ బ్యూరో:** ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం తిరుమలగిరి నందు జూలై 14 న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తారని మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమ సన్నాహక సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత 100 సంవత్సరాలలో భారతదేశంలోని ఏ రాష్ట్రము చేయని బీసీ కులగణన విజయవంతం చేశామని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేసి, బీసీలకి స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం అమలు కొరకు

మిగతా 5లో...

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన
# ఆర్. కృష్ణయ్య

- బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడంపట్ల హర్షం



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడంపై బీసీ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో

మిగతా 5లో...

## మా ప్రభుత్వంలో
# పవర్ షేరింగ్ లేదు

- మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు.. జనాల్లోకి వెళ్లడం లేదు
- రూ. రెండు లక్షలు దాటిన వారికి రుణమాఫీ చేయొద్దన్నది మా ప్రభుత్వ విధాన నిర్ణయం
- రేషన్‌కార్డు ఆధారంగానే రుణమాఫీ చేశాం
- సన్నం బియ్యం సక్సెస్ అయ్యింది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**విశ్వంభర, ఢిల్లీ:** కర్ణాటక తరహాలో తమ ప్రభుత్వంలో పవర్ షేరింగ్ అంటూ ఏమీ లేదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసి టీం వర్క్ చేస్తున్నామని చెప్పారు. ఢిల్లీలో మీడియాతో ఆయన చిట్ చాట్ నిర్వహించారు. "భారత రాష్ట్ర సమితి నేతల మాటలు మితి మీరి పోయాయి. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు.. జనాల్లోకి వెళ్లడం లేదు.

మిగతా 5లో...

## భారత్‌కు నష్టం కలిగిందనే
# ఒక్క ఆధారం చూపండి

- స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించి దాయాదికి ముచ్చెమటలు పట్టించాం
- భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై దేశ సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదు
- విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై అజిత్ డోభాల్ ఆగ్రహం



**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు. చెన్నైలోని ఓ కార్యక్రమానికి హాజరైన డోభాల్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఎలా ధ్వంసం చేసిందనే విషయాలను వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించి దాయాదికి ముచ్చెమటలు పట్టించామని అన్నారు. సోషల్ మీడియాలో విదేశీ వార్తాసంస్థలు ఆపరేషన్

మిగతా 5లో...



## వైశ్యుల డిమాండ్లను ముఖ్యమంత్రి
# దృష్టికి తీసుకు వెళ్తా

- ఆగస్టు 3న జరిగే వైశ్య రాజకీయ రణభేరి కార్యక్రమంలో పాల్గొంటా
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- గాంధీభవన్ లో వైశ్య రాజకీయ రణభేరి పోస్టర్‌ను ఆవిష్కరించిన జగ్గారెడ్డి

**విశ్వంభర, హైదరాబాద్:** వైశ్యుల డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీభవన్ లో వైశ్య రాజకీయ రణభేరి పోస్టర్ ను వైశ్య వికాస వేధిక ఫౌండర్ చైర్మన్ డా. కాచం సత్యనారాయణ గుప్తతో కలిసి ఆవిష్కరించారు.

మిగతా 5లో...



## మహిళా సంఘాలకు
# రూ.344 కోట్లు విడుదల

- జులై 12 నుంచి 18 వరకు ఖాతాల్లో జమ

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ మేరకు సెర్ప్‌కు ఆర్థిక శాఖ రూ.344 కోట్లు విడుదల చేసినట్లు అధికారవర్గాలు తెలిపాయి. జులై 12 నుంచి 18 వరకు మహిళా సంఘాల ఖాతాల్లో వడ్డీలేని డబ్బులు జమ కానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలకు రూ.300 కోట్లు, పట్టణ మహిళా సంఘాలకు రూ.44 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది.

## స్థానిక ఎన్నికలకు ఇప్పటికే ఆలస్యమైంది
# ఎవరూ అడ్డుపడొద్దు

- బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలుకు ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించాం
- బీజేపీ బలహీన వర్గాలకు వ్యతిరేకం

మంత్రి పొన్నం ప్రభాకర్



**విశ్వంభర, హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించినట్లు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీల నోటి వద్ద ముద్ద లాక్కోవద్దని విపక్షాలకు విజ్ఞప్తి చేశా రు. బీజేపీ బలహీన వర్గాలకు వ్యతిరేకమ న్నారు. "రాష్ట్రంలో మా ప్రభుత్వం

మిగతా 5లో...

## టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

### - కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్



**తిరుమల,విశ్వంభర :** టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలక మండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు.

## 51కి చేరిన కల్తీ కల్లు బాధితులు..
# 9 మంది మృతి

- 14 మంది బాధితులకు గాంధీ ఆస్పత్రిలో కొనసాగుతున్న చికిత్స
- నిమ్స్‌లో 34 మంది బాధితులకు చికిత్స.. ఆరుగురికి పరిస్థితి విషమం



**విశ్వంభర, హైదరాబాద్** నగరంలోని కూకట్‌పల్లి ప్రాంతంలో సంచలనం సృష్టించిన కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. ఇప్పటివరకు ఈ కల్తీ మద్యం సేవించి తీవ్ర ఆరోగ్య సమస్యలకు గురైన బాధితుల సంఖ్య 51కి చేరింది. గాంధీ ఆస్పత్రిలో 14 మంది బాధితులకు ఇంకా చికిత్స కొనసాగుతోంది.

మిగతా 5లో...



## యువ సివిల్ ఇంజినీర్లు వినూత్నంగా ఆలోచించాలి

- వాతావరణమార్పులు, పట్టణీకరణ, కాలుష్య సమస్యలకు పర్యావరణహిత నిర్మాణాలే పరిష్కారం
- 2024%-%25లో నిర్మాణ రంగం వృద్ధి రేటు 11.97 శాతం
- కాంపోజిట్ అండ్ స్టీల్ స్ట్రక్చర్స్ నిర్మాణాలకు ప్రోత్సాహం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

వివరాలు 5లో

## ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది
# లైసెన్స్‌డ్ సర్వేయర్లు

- ఈ నెల 27న శిక్షణ పొందిన సర్వేయర్లకు తుది పరీక్ష నిర్వహిస్తాం
- 28, 29 తేదీల్లో జేఎన్టీయూ ఆధ్వర్యంలో ల్యాబ్ ప్రాక్టికల్స్ పరీక్ష నిర్వహిస్తాం
- సర్వేయర్లతోపాటు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవోను నియమించనున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలోని ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తున్నట్లు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో శుక్రవారం రెవెన్యూ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 27న శిక్షణ పొందిన లైసెన్స్‌డ్ సర్వేయర్లకు తుది పరీక్ష నిర్వహిస్తామని.. ఆ తర్వాత 28, 29 తేదీల్లో జేఎన్టీయూ ఆధ్వర్యంలో ల్యాబ్ ప్రాక్టికల్స్ పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఆగస్టు 12న ఫలితాలు ప్రకటిస్తామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు సర్వేయర్లతోపాటు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవోను నియమించనున్నట్లు తెలిపారు. నక్షా లేని 413 గ్రామాలు రాష్ట్రంలో ఉన్నాయన్నారు. నక్షా కోసం5 గ్రామాల్లో ప్రయోగాత్మకంగా రీసర్వే చేశామని, వీటి ఫలితాలను పరిగణనలోకి తీసుకుని మిగిలిన గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తామని మంత్రి తెలిపారు.

www.vishvambhara.com తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా...

# సంక్షోభంలోకి నెట్టుతున్న సంక్షేమ పథకాలు

"రాష్ట్రం ఆర్థికంగా బాగాలేదు.. అప్పు పుడుతలేదు.. ఎవడూ అణాపైసా ఇస్తలేడు. తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులను బ్యాంకర్లు దొంగలను చూసినట్టు చూస్తున్నరు. ఢిల్లీకి పోతే వీడు వస్తే చెప్పులు కూడా ఎత్తుకపోయేటట్టున్నడని ఎవడూ కూడా అపాయింట్‌మెంట్ ఇస్తలేరు. అప్పు పుడితే నేను కూడా ఏదో ఒకటి చేసి తెచ్చి ఇచ్చేటోన్ని. 18,500 కోట్ల రూపాయల కంటే ఎక్కువ ఆదాయం లేదు. ఉద్యోగ సంఘాల నాయకులను అడుగుతున్న ఏంజేస్తరు నన్ను? కోసుకొని తింటరా? ఏం జేస్తరు?" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొద్దిరోజుల క్రితం ఒక బహిరంగ వేదికపై వ్యాఖ్యానించారు.

'నేను ప్రభుత్వంలో ఉండి చెప్పకూడదు కానీ.. ఉచితాలు తగ్గించాలి. నిరుపేదల్కెన అర్హులకే ఉచితాలు అందాలి. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు అందరి దగ్గర ఉండటం వల్ల ఉచితాలు అనర్హులకు అందుతున్నాయి. తినడానికి తిండి లేని వారికి బియ్యం ఇవ్వాలి.. అమ్ముకునే వారికి ఇవ్వొద్దు. కిలో బియ్యం రూ.3 ఉన్నప్పుడు 2 రూపాయలకే అందించిన ఎన్టీ రామారావును దేవుడన్నారు. కానీ ఇప్పుడు కిలో బియ్యం రూ.60గా ఉన్నా ఉచితంగా ఇస్తారా? తెలంగాణలో కోటి పది లక్షల కుటుంబాలు ఉంటే.. కోటి పాతిక లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయి. అంటే పక్క రాష్ట్రాల వారికి కూడా ఇక్కడ కార్డులు ఉన్నాయనేది స్పష్టమవుతోంది." అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా వ్యాఖ్యానించారు.

కొద్దిరోజుల క్రితం ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి వ్యాఖ్యలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి అద్దం పడుతున్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిన పెట్టడం, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందున్న పెద్ద సవాల్.

ఉచిత పథకాలు ప్రజలకు అలవాటు చేసి వాటిని ఎలాగోలా బీఆర్ఎస్ అమలు చేసింది. కాని, వీటితో రాష్ట్రం అధోగతి పాలవుతుందని మేధావులు ముందే హెచ్చరించినా వారు పట్టించుకోలేదు. వాస్తవంగా సంక్షేమ పథకాలు అర్హుల కంటే అనర్హులకే అధికంగా అందుతున్నాయి. ఇప్పటికిప్పుడు ఇంటింటికి వెళ్ళి సర్వే చేస్తే సంక్షేమ పథకాల్కెన రేషన్‌కార్డులు, వృద్ధాప్య పెన్షన్లు పొందుతున్న వారిలో 90శాతం మందికి పైగా అనర్హులే ఉంటారు. రాజకీయ ఒత్తిళ్ళు, అధికారుల లంచగొండితనంతో అనేక పథకాలు అనర్హులకు అందుతున్నాయి.

**సంక్షేమపథకాలపై లోతైన అధ్యయనం జరగాలి..**

సంక్షేమం అంటే ఏంటి సంక్షేమ పథకాలు ఎందుకోసం, ఎవరికోసం, సంక్షేమం ద్వారా సమాజంలో ఏలాంటి మార్పులకు శ్రీకారం చుట్టొచ్చు అన్నదానిపై లోతైన అధ్యయనం జరగాలి.ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో సంక్షేమరంగంపై నిపుణులు లోతైన అధ్యానం ఇప్పటికే ప్రారంభించారు.ముఖ్యంగా యూరప్ లో దీనిపై లోతైన చర్చ జరుగుతోంది పాలకుల అభివృద్ధి వర్సెస్ సంక్షేమ పథకాలు మధ్య రాజకీయ వ్యవస్థ బందీ అయిపోయింది. అధికారం కోసం నిరంతరం అధికార ప్రతిపక్ష పార్టీల ఆలోచనలను మితిమీరిన హామీలను ఎన్నికల ప్రచారంలో ప్రజాక్షేత్రంలో విచ్చలవిడిగా హామీలను గుప్పిస్తున్నారు. అమలు నోచుకోని హామీలు ఆచరణలో సాధ్యం కాని పథకాల ప్రచారం తో ఓటరు మహాశయుని ప్రసన్నం చేసుకోవడానికి ఎంతటి అబద్ధమైన ప్రచారం చేస్తున్నారు. అడ్డగోలుగా ఇచ్చిన హామీలు ప్రవేశపెడతామంటున్న సంక్షేమ పథకాలు ఏ విధంగా అమలు అవుతాయోనాన్న శాస్త్రీయ అవగాహన




కూడా పార్టీలకు లేకపోవడం దారుణమైన విషయం.ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు తమ అధికారంలోకి రాగానే అధిక సంక్షోభాన్ని చవిచూస్తున్నాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులే ప్రత్యక్ష ఉదాహరణ. తాము అధికారంలోకి రావడం ఒక్కటే మార్గంగా ఇచ్చిన హామీలతో అనేక ఇబ్బందులను చవిచూస్తున్న పరిస్థితి చూస్తున్నాం. చివరికి ప్రభుత్వ ఆస్తులను తనఖాపెట్టడం, ప్రభుత్వ భూములను వేలం వేయడం లాంటి అప్రజాస్వామిక విధానాల ద్వారా ప్రభుత్వాలను నెట్టుకు రావాల్సిన పరిస్థితి దాపురించింది. కేవలం ఆయా పార్టీల ఎన్నికల్లో ఇచ్చిన మితిమీరిన హామీలే ప్రధాన కారణం. నిధుల సమీకరణ కోసం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ఎఫ్ఆర్‌బిఎం నిబంధనలను తుంగలో తొక్కి విదేశీ నిధులను తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో మనకు అర్థం అవుతుంది. ప్రభుత్వాలు ఇంజినీరింగ్ , మెడిసిన్ , సాంకేతిక, పరిజ్ఞానంలో ముందుకు వెళ్తున్నటువంటి వ్యవస్థ ప్రోత్సాహం ప్రభుత్వమే ఇవ్వాలి. అది కేవలం ఉపాధి కల్పన, ఉద్యోగ కల్పన సాంకేతిక బలమైన వనరుల వ్యవస్థను నిర్మించి భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే దేశ అభ్యున్నతికి పాల్పడేటువంటి నిర్మాణం చేసే వ్యవస్థను అందించాలి. యువత కీలక భాగం అయినప్పటికీ వారికందించేటువంటి ప్రోత్సాహం భవిష్యత్తు తరాలకు బాటలు వేస్తుంది. అది కేవలం ప్రోత్సాహకరమైనటువంటి భరోసాని కల్పిస్తూ వారి యొక్క ఆలోచన వారి జ్ఞానాన్ని ప్రభావితం చేసేటువంటి వ్యవస్థకు ప్రభుత్వాలు ఒక మార్గదర్శకం చూపించాలి అలాంటిది కేవలం వనరులను, వసతులు కల్పించడంలో ముఖ్య భూమిక పోషించాలి. బాల్యం విద్యార్థి దశ నుంచే ప్రయోగ శాలలు , పరిశోధనలు , నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించే జ్ఞాన వనరులు అందించి దేశ భవిష్యత్తుకు ప్రగతికి మార్గం కావాలి. నేడు ఈ దేశంలో ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ అభ్యున్నతికి తోడ్పాటు కరువైంది. ఉచిత విద్య, ఉచిత వైద్యం , ఉపాధి కల్పన పై ఈ ప్రభుత్వాలు శ్రద్ధ పెట్టకుండా పనికిరాని , అనవసర ఉచిత పథకాలు నేడు అందరిని బిచ్చగాళ్లను చేస్తుంది. స్వయం సమృద్ధి, స్వయం పురోగతి, స్వయం ఎదుగుదలను కోల్పోయి నేడు బానిసలుగా మారిపోయారు. ఇలాంటి వ్యవస్థలను నిరంతరం కొనసాగిస్తే ఈ దేశం మానసిక , శారీరక ఎదుగుదలను కోల్పోయి, ఆలోచన జ్ఞానాన్ని అంధకారంలో నెట్టేసి మనిషి బతికి ఉన్న నిర్జీవం లా తయారు అయ్యి సమాజంలో స్వతహాగా కష్టపడే స్థాయి నుంచి అడుక్కొని దిగజారే స్థాయికి చేరిపోయారు. ఇలాంటి స్థాయిలలో ప్రభుత్వాలు గాని ప్రజలు గాని అర్థం చేసుకోని రీతిలో వ్యవహరిస్తూ మేధావుల యొక్క బుద్ధితనాన్ని కూడా హరింపజేసేటువంటి ప్రయత్నాలు కూడా ఈ పథకాలు ఓ మేరకు బలమైన ఆయుధంగా తయారై వారి మేధస్సును నాశనం చేస్తున్నాయి. ఇలా వ్యవస్థలను దిగదారుతనానికి బాటలు వేస్తూ అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక అభివృద్ధి, విజ్ఞాన, అంతరిక్ష ఖగోళ వ్యవస్థలను అందుకునే యువత ప్రయత్నాలను చేయటంలో విఫలం అవ్వడానికి మునుముందు ఇది ఒక సాధనంగా మారుతుంది. ఆలోచన జ్ఞానపు శక్తిని కోల్పోయి కేవలం ప్రభుత్వాల మీద ఆధారపడుతూ ఆ రోజుకు గడిచే పరిస్థితులను సరిపుచ్చుకుంటూ జీవనం కొనసాగిస్తారు. ప్రపంచ దేశాలలో సైతం దేశాభివృద్ధిలో దేశాలు ఉన్నత వ్యవస్థకు ఎన్నో రకాలుగా ఎన్నో విధాలుగా అభివృద్ధికి బాటలు వేస్తూ నూతన వరవడిలు సృష్టించడానికి నిత్యం ప్రయత్నిస్తూనే ఉన్నారు. అలాంటి ప్రయత్నంలో దేశాల యొక్క భాగస్వామ్యం కూడా తోడ్పాటు , ప్రపంచ దేశాల సైతం అబ్బురపరిచే ఆశ్చర్యం కలిగించే అభివృద్ధి సాధిస్తున్నాయి. కొన్ని దేశాలలో గ్రామీణ, పల్లెల్లో , క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి టాలెంట్ ఉన్నా పిల్లలు గాని, విద్యార్థులు గాని, యువత గాని ఎవరైతే ఉంటారో వారిని వెలికి తీసి ప్రభుత్వ తోడ్పాటు, శిక్షణ, పరిశోధనాలయాలు, ప్రయోగాత్మక ప్రయోగశాల ద్వారా ఉన్నతులుగా తీర్చిదిద్ది దేశ రక్షణకు దేశాభివృద్ధికి కీలకమయ్యేలా తీర్చి దిద్దడంలో ముందున్నారు. నేడు మన సమాజంలో ఉచిత విద్యను, ఉచిత వైద్యాన్ని అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ప్రజలు కోరుకున్నటువంటి ఉచిత విద్య, ఉచిత వైద్యం ఉపాధి కల్పన వంటి అంశాలపై ఆలోచన ఉన్నప్పటికీ వాటిని ప్రధానంగా భావించకుండా కేవలం అవి ఉన్నా లేకపోయినప్పటికీ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా అప్పటికప్పుడు అందించేటువంటి పథకాలపై ఆకర్షితులై అసలైన వాటిని మర్చిపోతున్నారు. ఉచిత విద్యను ప్రోత్సహించడంలో ప్రభుత్వాలు విఫలమైనప్పటికీ వాటి నిలబెట్టడానికి వాటి అభ్యున్నతికి పాల్పడడానికి నామమాత్రపు పనులను చేపడుతూ ప్రవేట్ కార్పోరేట్ రంగాల వ్యవస్థల విద్య సంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యను ప్రభుత్వ సంస్థల్లో చదువుకున్నటువంటి మేధస్సును హరిస్తూ ఇక ప్రభుత్వ బడులలో విద్యా అనే మాటకు అర్థం లేకుండా చేస్తూ కేవలం ప్రైవేట్ రంగాలలో ఉన్నటువంటి విద్యాసంస్థలను నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలు పిల్లల భవిష్యత్తు కోసం ప్రైవేట్ సంస్థలను ఆశ్రయించక తప్పడం లేదు. లక్షల కొద్ది ఫీజులు చెల్లిస్తూ బట్టి చదువులను ప్రోత్సహిస్తూ విద్యను ఒక వ్యాపారంగా దోపిడీగా ప్రభుత్వాలే ప్రైవేట్ రంగాలను ప్రోత్సహిస్తున్నాయి. అలాగే ఉచిత వైద్యం అందించడంలో ప్రభుత్వం చొరవ చూపిస్తున్నప్పటికీ వాటిని అనుసరించేటువంటి పద్ధతులు వ్యవస్థలు సామాన్య ప్రజల ప్రాణాల మీదికి తెస్తున్నాయి. వైద్యం అందించడంలో ప్రజలకు త్వరితగతిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వ్యవస్థను నిర్మించలేకపోవడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయి. ప్రభుత్వ దవఖానాలలో ఆసుపత్రులలో అందించే వైద్యం నేడు ప్రజలలో అయ్య బాబోయ్ సర్కార్ దవఖానా వైద్యం చావులకే పరిమితం చేస్తుంది అని భయాందోళనకు గురవుతున్నారు. డబ్బులు లేని వారు వైద్యం కోసం ప్రభుత్వ దవఖానాలను ఆశ్రయిస్తే సరైనటువంటి రక్త, మల, మూత్ర పరీక్షా నమూన కేంద్రాలు లేకపోవడం సరైన డాక్టర్లు అందుబాటులో లేకపోవడం వంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. వైద్యానికి సంబంధించినటువంటి వసతులు లేనప్పటికీ ఒకవేళ డాక్టర్లు ఉన్నా కూడా వారు ప్రత్యామ్నాయ ప్రైవేట్ రంగ వ్యవస్థలను ప్రోత్సహిస్తూ మళ్ళీ డబ్బుల కోసం వ్యక్తిగత లేక ప్రైవేట్ సంబంధించిన స్కానింగ్ డయాగ్నస్టిక్స్ సెంటర్స్‌ను ఆశ్రయించేలా డాక్టర్లే దగ్గరుండి వారిని ఆర్థికంగా దోచుకుంటున్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వాలు కానీ జాతీయస్థాయిలో ఉన్నటువంటి ప్రభుత్వం గానీ విద్య వైద్యం ఉపాధి కల్పనపై ఉద్యోగ భద్రతపై చొరవ చూపిస్తే మనిషి సొంతంగా ఆలోచన కలిగి ఎదగగలిగే ప్రయత్నం చేస్తాడు. విద్య, వైద్యం, ఉపాధి , ఉద్యోగ భద్రత ఇలాంటి వాటిని ప్రోత్సహించకుండా, ఇదే సంక్షేమ పథకాలకు అలవాటు పడితే ఈ సమాజాన్ని క్యాన్సర్ లా వ్యాపించి కనిపించని మహమ్మారిగా మారి నాశనం చేస్తాయి. విద్య , వైద్యం ఉపాధి కోసం కనీస వసతుల గురించి అర్థం చేసుకోకుండా నేడు తాత్కాలిక అవసరాల మోజులో నేడు ప్రజలు విహరిస్తున్నారు.సంక్షేమ పథకాలే సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయన్న విషయం ప్రభుత్వం గుర్తెరగాలి. ఆర్థికంగా రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి అనేక మార్గాలున్నాయి. వాటిలో కొన్నిటిన్కెనా అమలు చేస్తే కొంత వెసులుబాటు కలుగుతుంది. అవసరమైన పథకాలను మాత్రమే కొనసాగిస్తూ, ప్రభుత్వానికి అధికంగా ఆదాయం ఇచ్చే వనరులను సమకూర్చుకోవడం ఎంత్కెనా అవసరం.



ఏలే మహేష్ నేత
సీనియర్ కరెస్పాండంట్ - వీ6 న్యూస్ ఛానల్, ప్రజా విశ్వంభర
సెల్: 9705646377

# మాటలకే పరిమితమవుతున్న బీసీలకు ఇచ్చిన హామీలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ప్రజల ఆశలు, ఆలోచనలు కొత్త దిశగా పయనించాయి. ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు న్యాయం జరగాలన్న కోరిక బలంగా వ్యక్తమైంది. తాము కేంద్రానికి తలొంచని, స్వంత పరిపాలన కావాలన్న ఆత్మగౌరవంతో ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి అధికారాన్ని అప్పగించారు. కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం 2014 నుండి 2023 వరకు అధికారంలో ఉంది. అయితే, ఈ తొమ్మిదేళ్లలో బీసీలకు నిజమైన న్యాయం జరిగిందా అనే అంశాన్ని చర్చించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే బీసీలు ఈ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన సామాజిక వర్గంగా ఉన్నా, అధికారంలో మాత్రం మిగతా వర్గాలకు వెనుకే ఉన్నారు.బీసీలు రాష్ట్ర జనాభాలో సుమారు 50% వరకు ఉన్నప్పటికీ, పాలనా వ్యవస్థలో వారి ప్రాతినిధ్యం పరిమితంగానే ఉంది. టిఆర్ఎస్ పాలనలో మంత్రివర్గ స్థాయిలో బీసీ నేతలు తక్కువ సంఖ్యలో ఉన్నారు. ముఖ్యమైన శాఖలు, నిర్ణయాత్మక హోదాలు బీసీ నేతలకు దక్కలేదు. ముఖ్యమంత్రి స్థాయిలోనూ, గవర్నర్, ముఖ్య కార్యదర్శి లాంటి అత్యున్నత స్థానాల్లో బీసీలకు అవకాశాలు కల్పించలేదు. 2014లో ఏర్పడిన మొదటి క్యాబినెట్‌లో బీసీలకు ప్రాధాన్యత తక్కువగా ఉండటం విమర్శలకు దారితీసింది.

**బీసీలను మాటలకే పరిమితం చేసిన పాలన..**

ఒక పార్టీ బీసీలను తమ నమ్మిన వర్గంగా ప్రకటించుకోవడం, వారితో సంబంధాలు బలపరచుకోవడం, బీసీ ఓటర్లకు ఎంతో ప్రాధాన్యత ఉన్నట్లు ఎన్నికల సందర్భాల్లో చెబుతుండడం చూస్తే, నిజంగా ఆ వర్గం పట్ల వారి నిబద్ధత ప్రశంసనీయం అనిపించవచ్చు. కానీ పాలనను పరిశీలిస్తే ఈ మాటలు కేవలం ఓట్ల కోసం వేసే మాయాజాలమేనని స్పష్టమవుతుంది. ఆ పార్టీ పదవిలో ఉన్న దశాబ్ద కాలంలో ప్రభుత్వం ఏర్పడిన ప్రతి సారి మంత్రివర్గంలో బీసీలకు కేవలం 2 లేదా 3 పదవులే ఇచ్చారు. ఆ పదవులూ చిన్న మరియు ప్రాధాన్యతలేని శాఖలు.ఇతర సామాజిక వర్గాలకు ముఖ్యమైన శాఖలు దక్కుతుంటే, బీసీలకు మాత్రం పౌర సరఫరాలు, సహకార శాఖలు, గిరిజన సంక్షేమం లాంటి శాఖలతో సరిపెట్టారు. విద్య, మౌలిక సదుపాయాలు, ఆర్థిక శాఖ, హోం, మహానగర అభివృద్ధి వంటి కీలక శాఖలు మాత్రం ఎప్పుడూ బీసీలకు దక్కలేదు. ఇది ఆ పార్టీ నాయకత్వం బీసీలను నిజంగా సమాన హక్కులతో గౌరవిస్తోంది అనే భావనకు విరుద్ధంగా ఉంది.ఒకవేళ ఆ పార్టీ బీసీలను తమ శక్తిగా భావిస్తే, పాలనలో వారిని శక్తివంతంగా ఎందుకు నిలబెట్టలేదు? పాలకవర్గంలో భాగస్వామ్యం కల్పించకుండా కేవలం సంఘాల్లో ప్రసంగాలు చేయడం, బీసీ సభలు పెట్టడం మాత్రమే చేయడం వారిపట్ల నిజమైన గౌరవం కాకుండా, ఓట్ల కోసమే చేసిన వంచనగా చెప్పవచ్చు.ఇంతే కాదు, బీసీ మంత్రుల నిర్ణయాలను అధికార యంత్రాంగం, ముఖ్యమంత్రి కార్యాలయం పట్టించుకోకపోవడం వల్ల వాళ్లు తీసుకునే నిర్ణయాలు నీటి మీద రాతలుగా మిగిలిపోయాయి. బీసీ మంత్రుల గొంతు అసలే వినిపించకుండా చేసి, వారిని ప్రభుత్వంలో మైనారిటీలా మార్చేశారు.ఈ విధమైన పరిపాలన బీసీలలో అసంతృప్తిని పెంచింది. పైగా బీసీ యువతకు ప్రతినిధులు లేని పాలనవల్ల వారి అభ్యున్నతికి మార్గాలు మూసుకుపోయాయి. ఓటు వేయించే వరకూ బీసీ అంటూ మాట్లాడే పార్టీ, అధికారంలోకి వచ్చాక బీసీలను గుర్తించకపోవడం నిజంగా ఆవేదన కలిగించే విషయం.2018లో రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా కేసీఆర్ కొన్ని నెలలపాటు ఒంటరిగా పాలన సాగించారు. ఆ తరువాత వచ్చిన క్యాబినెట్‌లో బీసీలకు అధిక స్థానం ఇవ్వలేదని బీసీ సంఘాలు ఆవేదన వ్యక్తం చేశాయి.బీసీ మహిళలు మంత్రి పదవులు పొందిన దాఖలాలు లేవు.ఇది చూసినపుడు రాజకీయ ప్రాతినిధ్యానికి సంబంధించి బీసీలకు న్యాయం జరిగిందని చెప్పలేము.బీసీల సమస్యలు, సవాళ్లను అధ్యయనం చేయడంలో బీసీ కమిషన్ కీలకంగా ఉండాలి. అయితే, టిఆర్ఎస్ ప్రభుత్వం దీనికి రాజ్యాంగ హోదా ఇవ్వలేదు. కమిషన్ సిఫార్సులు అమలులో నిర్లక్ష్యం కనిపించింది. పైగా, బీసీ కమిషన్ కూర్పు, ప్రతిపాదనలు ప్రజల్లో చర్చకు నోచుకోలేదు. కమిషన్‌ను బీసీ వర్గాల్లో ఒక ముసుగుగా ఉపయోగించారని విమర్శలు వచ్చాయి.టిఆర్ఎస్ బీసీలకు 34% రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. అయితే, పదేళ్ల పాలనలో ఆ హామీని నెరవేర్చలేదు. బీసీ వర్గాలలో (%బా, డీ, జ, ఇ%) తీవ్ర అసమానతలు ఉన్నప్పటికీ, వాటిపై సమగ్ర అధ్యయనం జరగలేదు. స్థానిక సంస్థలలో, నియామకాలలో, విద్యా రంగంలో రిజర్వేషన్ పరంగా స్పష్టత లేకపోవడం బీసీలకు అన్యాయం అయింది.బీసీలకు ఉచిత విద్య, విద్యా గౌరవం కల్పించడంలో కొన్ని పాజిటివ్ ప్రయత్నాలు టిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది. ముఖ్యంగా గురుకుల పాఠశాలలు భారీగా పెంచారు. కానీ ఉన్నత విద్యలో, వృత్తిపరమైన విద్యలో బీసీల ప్రాతినిధ్యం పెరగలేదు.

**ఉద్యోగ నియామకాల విషయానికొస్తే..** గ్రూప్-1, గ్రూప్-2, టీచర్ పోస్టులు, పోలీస్ నియామకాలలో బీసీ అభ్యర్థులు తగిన సంఖ్యలో సెలెక్ట్ కాలేదు.ఏ డేటా ఆధారంగా ఎంపికలు జరుగుతున్నాయన్న ప్రశ్న బీసీ సంఘాలను కలవరపెట్టింది. ఇకప్రభుత్వం బీసీల అభివృద్ధి కోసం వృత్తివేత్తల కార్పొరేషన్లు, బీసీ సంక్షేమ అభివృద్ధి సంస్థలు ఏర్పాటు చేసింది. కానీ వాటికి గట్టి నిధులు లేకపోవడం, నిధుల విడుదల ఆలస్యం, పదవుల్లో పార్టీ అనుకూలులే నియమించబడటంతో ఈ సంస్థలు పనిచేయకపోవడమే కాక, నమ్మకాన్ని కోల్పోయాయి.

**ఉదాహరణకు:వార్షిక బడ్జెట్‌ల్లో**

**బీసీ సంక్షేమానికి కేటాయించిన నిధులు గణనీయంగా తక్కువ.**

అసలు మంజూరైన నిధుల్లో విడుదలైనవి 50% కంటే తక్కువగా ఉన్నాయి.బీసీలకు నామినేషన్ ద్వారా ఇచ్చే పదవులు ముసుగులో పార్టీ అనుకూలులకు ఇచ్చే ప్రయత్నాలు జరిగినాయి. సామాజిక న్యాయం కన్నా రాజకీయ మేలు చూసే విధానంతో టిఆర్ఎస్ ముందుకు సాగిందని విమర్శలు వచ్చాయి. బీసీ కార్పొరేషన్ చైర్మన్, మాండలీ అభివృద్ధి సంస్థల చైర్మన్లు, జడ్పీ ఛైర్మన్ల పదవుల్లో నియామకాలు బీసీ సామాజిక పునరుద్ధరణను పట్టించుకోకుండా జరిగాయి.

బీసీల విద్యాభివృద్ధికి ప్రభుత్వం బీసీ గురుకులాలు వంటి కొన్ని కార్యక్రమాలను ప్రారంభించినప్పటికీ, అవి ప్రధానంగా ప్రచార ప్రయోజనాలకే పరిమితమయ్యాయి. గురుకులాల స్థాయిని మెరుగుపరచాల్సిన అవసరం ఉన్నా, అవసరమైన మానవ వనరులు, ప్రొఫెషనల్ అధ్యాపకులు, వసతి, భద్రత, భోజన సదుపాయాలు వంటి మౌలిక సౌకర్యాలను సరైన స్థాయిలో అందించడంలో ప్రభుత్వం విఫలమైంది.తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, జాతీయ బీసీ సంక్షేమ పరిరక్షణ సమితి లాంటి సంస్థలు టిఆర్ఎస్ పాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాయి. ముఖ్యంగా,ఆర్ కృష్ణయ్య ,జాజుల శ్రీనివాస్ గౌడ్ వంటి బీసీ మేధావులు ప్రభుత్వ వైఖరిపై విమర్శలు చేశారు.బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని వ్యాఖ్యానించారు.బీసీలతో న్యాయం చేయాలన్న డిమాండ్‌తో నిరసనలు జరిగాయి.2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ ఓటు టిఆర్ఎస్ వైపు ఊహించినంతగా పోలలేదు. తెలంగాణలో బీసీలు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో టిఆర్ఎస్ ఓటింగ్ తక్కువగా నమోదవడం గమనార్హం. ఇది బీసీల అసంతృప్తిని సూచిస్తుంది. కాంగ్రెస్, బీజేపీ వంటి ప్రత్యామ్నాయ పార్టీల వైపు కూడా ఓటు షిఫ్ట్ జరిగింది.బీసీల హక్కులను చట్టబద్ధంగా గుర్తించి, వాటి అమలును నిర్ధారించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కానీ బీసీల రాజకీయ సాధికారత, విద్య, ఉద్యోగాల్లో న్యాయమైన వాటా, ఆదాయ పరంగా సమానత్వం వంటి అంశాల్లో నిబంధనలు అమలయ్యేలా చేయడం జరగలేదు.టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారంలో బీసీలతో మిత్రులా కనిపించినా, పాలనా స్థాయిలో వారి సమస్యలను విస్మరించింది. ఇది బీసీలలో భద్రతా భావం కంటే అనుసంధానంలో భేదభావాన్ని పెంచింది. 'కళ్యాణ లక్ష్మి', 'షాదీ ముబారక్', 'రైతు బంధు' వంటి పథకాలు వర్గాలకతీతంగా ఉన్నా, బీసీలబ ప్రత్యేక సమస్యలను పరిష్కరించలేకపోయాయి. ఇకభారత రాజకీయ వ్యవస్థలో అన్ని వర్గాలకు సమాన న్యాయం కల్పించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. కానీ కొన్ని వర్గాలు రాజకీయంగా ఉపయోగపడే ఓటు బ్యాంకులుగా మారినప్పటికీ, వారి సంక్షేమం మాత్రం మాటలకే పరిమితమైపోతుంది. ప్రత్యేకంగా బీసీ (బ్యాక్వర్డ్ క్లాస్) వర్గాలు ఈ అన్యాయానికి ప్రధాన ఉదాహరణ. గత పది సంవత్సరాల్లో బీసీలకు ప్రతి సంవత్సరం ?5,000 కోట్లు కేటాయిస్తామని చెప్పిన పాలకులు, ఈ హామీని మరిచి వారిని పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.ఓట్ల సమయంలో బీసీలను ఆశ్చర్యపరిచే హామీలతో ఆకర్షించిన నాయకులు, ఎన్నికలు ముగిసిన వెంటనే ఆ హామీలను మరచిపోయారు. సంవత్సరానికి ?5,000 కోట్లు అంటే పదేళ్లలో ?50,000 కోట్లు. కానీ వాస్తవంగా ఈ మొత్తానికి దాదాపుగా కూడా నిధులు విడుదల కాలేదు. కేటాయించినా, వాటిని సమగ్రంగా విడుదల చేయకుండా, కార్యాచరణ లేకుండా నిధులను నిలిపేయడం జరిగిపోయింది. ఫలితంగా అనేక బీసీ పథకాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి.ఎంబీసీ (మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాస్) వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పిన ప్రభుత్వం, ఎంబీసీ కార్పొరేషన్‌ను స్థాపించినప్పటికీ, దానికి తగిన నిధులు అందించకపోవడం బాధాకరం. దీనివల్ల ఆ కార్పొరేషన్ తస్మాత్ జాగ్రత్త అనే మోడులోనే నడుస్తోంది. పేరుకే కార్పొరేషన్‌పనులు లేవు, ప్రయోజనాలు లేవు. పేద ఎంబీసీ వర్గాలు ఈ వాగ్దానాలపై ఎంతో ఆశలతో ఎదురుచూశాయి. కానీ ప్రభుత్వం ప్రవర్తించిన తీరు ఈ వర్గాలపై ఒక విధమైన మోసంగా మారింది.ప్రస్తుతం ఉన్న బీసీ కార్పొరేషన్లకు ప్రభుత్వం ఇచ్చిన నిధులే సరిపోవడం లేదు. తగిన బడ్జెట్ కేటాయించకపోవడంతో పథకాలు స్థగించబడ్డాయి. వేలాది మంది లబ్ధిదారులు రుణాల కోసం ఎదురు చూస్తూ బాధపడుతున్నారు. మంజూరైన రుణాలు బ్యాంకుల నుండి విడుదల కావడం లేదని, బడ్జెట్ రిలీజ్ కాలేదని అధికారులు చేతులెత్తేస్తున్నారు. కేటాయించిన నిధులు కూడా పూర్తిగా విడుదల కాలేదనే విషయం ప్రభుత్వం తానే స్వయంగా గణాంకాల ద్వారా అంగీకరించింది. పథకాలకు కేటాయించిన నిధులు జిల్లాలకు రాక, బ్యాంకులకు పాస్ కావడం ఆలస్యం కావడం వల్ల లబ్ధిదారులకు అవి చేరడం కష్టంగా మారింది.ఈపరిస్థితులన్నింటిని గమనిస్తే, బీసీలపై చేస్తున్న హామీలు ఎన్నికల హంగామాలో వినిపించాల్సిన మాటలేనని అనిపిస్తుంది. ఎన్నికలు ముగిసిన తర్వాత అవి ఓటర్ల మర్చిపోవాల్సిన హామీలుగామారుతున్నాయి. ఇది కేవలం పాలకుల వైఫల్యం మాత్రమే కాదు, బీసీలను ఓటు బ్యాంకులుగా మాత్రమే చూడాలనే దురుద్దేశం. ఓటు వేయించిన తర్వాత ఆ వర్గాన్ని పట్టించుకోని పాలకుల తీరు ప్రజాస్వామ్య పరంగా దారుణమైనదే.ప్రభుత్వ పథకాల క్రింద రుణాలు వస్తాయని ఆశపడిన వేలాది మంది యువకులు, మహిళలు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ మానసికంగా విసిగిపోయారు. కొన్ని ప్రాంతాల్లో బ్యాంకులు "నిధులే లేవు" అని సూటిగా చెప్పడం ప్రారంభించాయి. ఎంబీసీ కార్పొరేషన్ పేరు వినిపించినప్పటి నుంచే వేల మందికి ఆశ వచ్చిందైనా, దాని పనితీరు ఆ ఆశను క్షణాల్లో విచారం చేస్తోంది. కొన్ని జిల్లాల్లో ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదన్న వార్తలు వెలుగులోకి వచ్చాయి.బీసీల సమస్యలపై రాజకీయాలు చేయడం కాదు, ప్రామాణికంగా ఆ వర్గాల అభివృద్ధికి నిబద్ధత అవసరం. ప్రత్యేక కార్పొరేషన్లు పెట్టడమే కాకుండా వాటికి సరైన బడ్జెట్, కార్యాచరణ, సమన్వయం ఉండాలి. పథకాలు సమర్థంగా అమలయ్యేలా బ్యాంకులు, అధికారులు సమర్థంగా పనిచేసేలా పర్యవేక్షణ ఉండాలి. అంతేగానీ పేరుకే కార్పొరేషన్‌లు పెట్టి, బడ్జెట్ లేకుండా మానవ వనరులు వృథా చేయడం ప్రజల జీతం దోచుకోవడమే.బీసీలకు న్యాయం చేయాలంటే కేవలం హామీలు, ప్రకటనలు సరిపోవు. నడుపుదల ఉండాలి, నిధులు కావాలి, కార్యాచరణ ఉండాలి. పది సంవత్సరాలు హామీల మీద నడిచిన పాలన, ఇప్పుడు అర్థం చేసుకోవాలిబీసీలు మళ్లీ మభ్యపడే స్థితిలో లేరు. ఇకనైనా ప్రభుత్వం బీసీలకు చేసిన తప్పులను సరిదిద్దుకుని, హామీలను కార్యరూపం దాల్చించే చర్యలు చేపట్టాలి.."బీసీలు పెద్ద సంఖ్యలో ఉన్నారని గుర్తించి, వారికి ఓటు వేయించుకోవడం ఒక్కటే కాదు. వారి సమస్యలు, ఆకాంక్షలు, సామాజిక ప్రతిష్టకు తగిన పాలనా ప్రాధాన్యం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత."ఈ కోణంలో చూస్తే టిఆర్ఎస్ పాలన బీసీలకు అర్థసాధమైన, ఆచరణలో వంచితమైన న్యాయం మాత్రమే చేసింది. బీసీలను ఓటు బ్యాంకుగా చూసి, వారు ఆశించిన అధికార భాగస్వామ్యం ఇవ్వకపోవడం పాలనా పరమైన అపరాధమే. బీసీల సమస్యలు గాఢంగా వినిపించే ఈ నూతన రాజకీయ వాతావరణంలో, భవిష్యత్తులో వారికి నిజమైన సామాజిక, రాజకీయ, ఆర్థిక న్యాయం జరగాలంటే బలమైన సంఘటిత చైతన్యం అవసరం.

**బీసీల అభివృద్ధికి తలపెట్టని కాంగ్రెస్ ప్రభుత్వం - ప్రజల్లో పెరిగిన అసంతృప్తి**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 16 నెలలు గడుస్తోంది. ఎన్నికల ముందు బీసీలకు న్యాయం చేస్తామన్న హామీలతో ఓట్లు తెచ్చుకున్న కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రం బీసీల పట్ల నిర్లక్ష్యపు ధోరణి కొనసాగిస్తోంది. గెలవడానికి అవసరమైన ఓట్లు పడినప్పుడు బీసీ సమాజాన్ని గుర్తు పెట్టుకున్న నాయకులు, ఇప్పుడు మాత్రం వాళ్ల సమస్యలపట్ల పట్టించుకోకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోంది.బీసీల అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి ప్రత్యేక పథకాలను ప్రారంభించలేదు. ఉపాధి అవకాశాలు సృష్టించడంలో అసమర్థంగా నిలిచింది. బీసీ యువతకు స్కిల్లింగ్, స్టార్టప్ ప్రోత్సాహకాలు, నూతన వృత్తి అవకాశాల దిశగా ఎలాంటి వేగవంతమైన చర్యలు కనిపించలేదు. బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించడంలో కూడా ప్రభుత్వం చాలావరకు మొండిగా వ్యవహరిస్తోంది. గత ప్రభుత్వాల హయాంలో బీసీలకు ఇచ్చిన రుణాలు, గ్రాంట్లను ఈ ప్రభుత్వం పునర్విమర్శించకుండానే నిలిపేసిన సందర్భాలూ ఉన్నాయి.ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతుండటంతో, అధికార పార్టీ మళ్లీ బీసీ ఓట్లపైనే ఆశలు పెట్టుకుంది. కానీ ప్రజలు ఆలోచనాశీలులైపోతున్నారు. ఒకవైపు నిధులే లేవంటూ బీసీలను పక్కన పెట్టే కాంగ్రెస్ ప్రభుత్వం, మరోవైపు ఓట్లు మాత్రం అడగడం ఎలా సమంజసం అవుతుంది? నిధులేమీ లేవు అని బీసీ సంక్షేమానికి మొండి చేయి చూపించాలన్న ధోరణి ప్రజలకు ఎప్పటికైనా అర్థమవుతుంది.అభివృద్ధి పథకాలు లేకుండా, ఉపాధి అవకాశాలు కల్పించకుండా, యువతను నిరాశలోకి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల బీసీ సమాజం ఆవేదనతో చూస్తోంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిజంగా అమలు చేయాలని, లేకపోతే ప్రజలు తమ నిర్ణయం తక్షణమే తీసుకుంటారని స్పష్టంగా భావించాలి.ప్రజల ధైర్యమే ప్రజాస్వామ్యంలో నిజమైన శక్తి. ఒకసారి నమ్మితే మళ్లీ మోసపోకుండా జాగ్రత్త పడతారు. కాబట్టి కాంగ్రెస్ ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ఓట్ల కోసం తిరిగి ప్రయత్నించాలంటే, కేవలం హామీలతో కాదు, కార్యాచరణతో ముందుకు రావాలి.

లేదంటే బీసీ ప్రజలు తాము ఎవరికి మద్దతివ్వాలో బీసీ ప్రజలు నిర్ణయం తీసుకుంటారు అది వారికే మంచిది, రాష్ట్రానికి కూడా శ్రేయస్కరం.



మన్నారం నాగరాజు
తెలంగాణ లోక్సత్తా పార్టీ
రాష్ట్ర అధ్యక్షులు
95508 44433

(మొదటి పేజీ తరువాయి)

# హైదరాబాద్ కేంద్రంగా 200

బంధం ఎంతో బలమై ఒదన్నారు. అమెరికాలో తెలుగు భాష వేగంగా వృద్ధి చెందుతోందని చెప్పా రు. హైదరాబాద్ కేంద్రంగా 200 అమెరికా కంపెనీలు పనిచేస్తున్నాయని తెలిపారు. అమెరికా–తెలంగాణ మధ్య వాణిజ్య బంధాల మెరుగుదలకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు అమెరికన్ల మద్దతు కావాలని కోరారు. ఈ వేడుకలో భారత్–అమెరికా స్నేహ సంబంధాలను గుర్తు చేస్తూ, రెండు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకలకు ఇరు దేశాల అధికారులు, వ్యాపారవేత్తలు, అమెరికన్ కమ్యూనిటీ సభ్యులు హాజరయ్యారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన

సీఎం రేవంత్ రెడ్డిని కలిసి బీసీ సంఘాల నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని గురువారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి ఆర్డినెన్స్‌ను జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో బీసీ సంఘాల నేతలు సంతోషం వ్యక్తం చేస్తూ, సీఎంను కలిసి సంబంధిత చట్ట సవరణకు ఆర్డినెన్స్ జారీ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్ కృష్ణయ్యతో పాటు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, బీసీ సంఘాల ఇతర నాయకులు పాల్గొన్నారు.

# జూలై 14న నూతన రేషన్

చట్టం తెచ్చామని, జూలై 10న నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో బీసీలకి 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థ ఎన్నికల్లో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అలాగే ప్రజల కోరిక మేరకు ఎస్సి వర్గీకరణ చేశామని బిసి కులగణన, ఎస్సి వర్గీకరణ అనే రెండు క్యాబినెట్ సబ్ కమిటిలకి చైర్మన్ గా తానే వ్యహరించానని తెలిపారు. జూలై 14 న 5 లక్షల కార్డులు నూతనంగా ఇవ్వబోతున్నామని, అదనంగా కుటుంబ సభ్యులని రేషన్ కార్డులలో చేర్చుతున్నామని తెలిపారు. దీంతో తెలంగాణలో రేషన్ కార్డుల సంఖ్య 94.72 లక్షలకు చేరనుందని అన్నారు. 13000 కోట్ల రూపాయలు ద్వారా 3.10 కోట్ల మందికి 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా ఇచ్చి 95 లక్షల కుటుంబాలకి చెందిన పేదవారికి కడుపు నిండా అన్నం పెట్టి ఆకలి తీర్చటం, అర్హులందరికీ రేషన్ కార్డుల ఇవ్వటం అనేవి నాకు చాలా సంతోషం, సంతృప్తి ని ఇచ్చాయని పేర్కొన్నారు. ఇలాంటి పేదవారికి ఆహార భద్రత కల్పించే సంక్షేమ పథకాలు స్వతంత్ర భారత దేశంలోనే లేవని అన్నారు. గత పాలకులు ఉప ఎన్నికలు ఉన్నప్పుడే రేషన్ కార్డులు ఇచ్చారని కానీ మేము అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, రేషన్ కార్డులు జారీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. సన్న బియ్యం ద్వారా పేదల ఆకలి తీర్చేందుకు రైతులకి 500 బినస్ ఇచ్చి, మిల్లర్ల ద్వారా మర ఆడించి సన్న బియ్యం సేకరిస్తున్నామని గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం దుర్వినియోగం అయ్యాయని తెలిపారు. ఖరీఫ్, రబీ సీజనలలో 281 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించిభారతదేశం లోనే తెలంగాణ అగ్రగామిగా నిల్చిందని యాసంగి సీజన్ లో చివరి గింజ వరకు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని అన్నారు. ధాన్యం సేకరణ, సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డులు జారీ లాంటివి ప్రజలకి ఇచ్చి గ్రామీణ రైతులు బాగుండాలని తెలంగాణ సస్యాశ్యామలం అయ్యే లా ఈ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. జూలై 14 న వీరులు పుట్టిన పోరాటాల గడ్డ తుంగతుర్తి గడ్డ నుండి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు చేతులు మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణి చేసే బహిరంగ సభకి వేలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. తుంగతుర్తి నియోజవర్గం బియన్ఆర్ లాంటి గొప్ప వీరులు జన్మించిన గడ్డ అని, తెలంగాణ సాయుధ పోరాటం లో భూమి, నీరు కోసం పోరాడిన వీరులెందరో పోరాడినారని అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని మీ ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రతి రోజు రోడ్లు, ఇంటిగ్రేటెడ్ స్కూల్, కాలేజీ లు, నీటి పారుదల ప్రాజెక్ట్ లు కొరకు నిరంతరం కృషి చేస్తున్నాడని గతంలో ఎన్నడూ లేని విధంగా కనివిని రీతిలో తుంగతుర్తి అభివృద్ధి చేసేందుకు నా వంతు సహాయం తప్పకుండ ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

# వైశ్యుల డిమాండ్లను ముఖ్యమంత్రి

ఈ సందర్భంగా కాచం సత్యనారాయణ గుప్తా పలు డిమాండ్లైన స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యుల వాటా, ఈడబ్ల్యూఎస్ లో వర్గీకరణ, వైశ్య కమిషన్, కులగణన నివేదికలో అగ్రవర్ణ వివరాలు కులాలవారీగా, ప్రభుత్వం ప్రకటించే నామినేటెడ్ పదవుల్లో వైశ్యులకు తగిన ప్రాధాన్యం, స్కిల్ యూనివర్సిటీలో 25% సీట్లు, విదేశీ విద్య సహాయ నిధి ఏర్పాటుచేసి వైశ్య విద్యార్థులకు తోడ్పాటు, వైశ్య బంధు ప్రారంభించాలని పలు డిమాండ్లను జగ్గారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సమస్యలను, మీ డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. ఆగస్టు 3న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరిగే వైశ్య రాజకీయ రణభేరి చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బుక్కా ఈశ్వరయ్య, కోదుమూరి దయాకర్, కొత్త రవి, శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, రమేష్, ప్రవీణ్, రాజు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# మా ప్రభుత్వంలో పవర్ షేరింగ్ లేదు

రూ. రెండు లక్షలు దాటిన వారికి రుణమాఫీ చేయొద్దన్నది మా ప్రభుత్వ విధాన నిర్ణయం. రేషన్‌కార్డు ఆధారంగానే రుణమాఫీ చేశాం. సన్నం బియ్యం సక్సెస్ అయ్యింది. గతంలా పక్కదారి పట్టడం లేదు. ఉచిత బస్సుకు మహిళల నుంచి మంచి స్పందన ఉంది. మరో 3వేల బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఫోర్త్ సిటీ పనులు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తవుతుంది. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ జరిగి తీరుతుంది. దీనికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తుంది. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చే అవకాశం లేదు. సిగాచీ ప్రమాదంపై విచారణకు ఆదేశించాం. ఇటీవల జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కేసీ వేణుగోపాల్ ప్రభుత్వ తీరుపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు" అని భట్టి విక్రమార్క తెలిపారు.

# భారత్‌కు నష్టం కలిగిందనే ఒక్క...

సిందూర్‌పై ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలను దోభాల్ కొట్టిపడేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ అది చేసింది.. ఇది చేసిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసిందని మండిపడ్డారు. ఆ దేశంలో ఉగ్రస్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే అత్యంత కచ్చితమైన సమాచారంతోనే భారత సైన్యం దాడులు నిర్వహించిందన్నారు. పాకిస్థాన్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి కానీ.. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై దేశ సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను, యుద్ధ పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగానికి అవసరమైన సాధన సంపత్తిని దేశీయంగానే రూపొందిస్తోందని దోభాల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సుఖోయ్–30 ఎంకేఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి ఆ దేశానికి చెందిన పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయన్నారు. పాకిస్థాన్ సైన్యం దిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్–11 బాలిస్టిక్ క్షిపణులను భారత బలగాలు... గగనతల రక్షణ వ్యవస్థ ఎస్–400తో మధ్యలోనే సమర్థమంతంగా పేల్చివేశాయని తెలిపారు.

# 51కి చేరిన కల్తీ కల్లు బాధితులు..

నిమ్స్‌లో 34 మంది బాధితులు చికిత్స పొందుతున్నారు. వీరిలో ఆరుగురికి పరిస్థితి విషమంగా ఉండటంతో డయాలసిస్ నిర్వహిస్తున్నారు. అలాగే, ఈఎస్ఐ ఆస్పత్రిలో ఒకరు, ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మరొకరు చికిత్స పొందుతున్నారు. ఇక కల్తీ మద్యం తాగి మృతిచెందిన వారి సంఖ్య 9కి పెరిగింది. బాధితుల్లో పలువురు వ్యాపారులు, రోజువారీ కూలీలు ఉండగా, వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనలో ఉన్నాయి. మద్యం తాగిన కొద్ది గంటల తర్వాతే వాంతులు, తలనొప్పి, దృష్టి మందగించడం, అపస్మారక స్థితి వంటి లక్షణాలతో బాధితులు ఆసుపత్రుల పాలవుతుండగా, అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ ఘటనలో బాలానగర్ ఆబ్కారీ శాఖ అధికారులు ఇప్పటివరకు నలుగురిని అరెస్టు చేశారు. ఒకరు పరారీలో ఉన్నారు. కల్తీ మద్యం తయారీ, విక్రయంపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో పాటు నగరంలో మద్యం నియంత్రణపై మరింత శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉన్నట్లు స్పష్టమవుతోంది.

## స్థానిక ఎన్నికలకు ఇప్పటికే ఆలస్యమైంది..

అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకదాని తర్వాత ఒకటి చేసుకుంటూ వెళ్తున్నాం. కులగణన నుంచి రిజర్వేషన్ల పెంపు వంటివి చట్టం చేసి కేంద్రానికి పంపే వరకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రివర్గ సహచరులు అందరం కృషి చేశాం. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి 42శాతం రిజర్వేషన్ల వరకు ఎక్కడా కాంగ్రెస్ పార్టీ తగ్గలేదు. కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుంది. ఇప్పటికే పంచాయతీ ఎన్నికలు ఆలస్యమయ్యాయి. ఎవరూ అడ్డుపడొద్దు"అని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

# ప్రశాంతవాతావరణంలో బోనాలు

**ఉజ్జయిని బోనాలపై తలసాని సమీక్ష - 13న సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు**

**హైదరాబాద్,జులై 11:** ఆదివారం జరిగే ఉజ్జయిని మహంకాళి బోనాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. భక్తులు కూడా సహకరించి బోనాలను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. శుక్రవారం మహంకాళి ఆలయ పరిసరాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. అమ్మవారికి ఒడి బియ్యం పోసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మీడియాతో మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలు మన అందరి పండుగ. గొప్పగా చేసుకుందాం. బోనాల సందర్భంగా ఎంతో చరిత్ర కలిగిన మహంకాళి అమ్మవారి దర్శనం, బోనాలు సమర్పించేందుకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటు–న్నాం. 13న తెల్లవారుమున 3 గంటల నుంచే బోనాలు సమర్పించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు– చేశాం. భక్తులు క్యూ లైన్‌లలో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నాం. శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు–చేయడమే కాకుండా, వివిధ ప్రాంతాల నుంచి అదనపు పోలీసు బలగాలను రప్పిస్తున్నాం. భక్తులకు తాగునీరు అందించేందుకు జీహెచ్‌ఎంసీ వాటర్ వర్క్స్ అధికారులు ఏర్పాట్లు– చేస్తున్నారని చెప్పారు. ఉజ్జయిని మహాకాళి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. బోనాల ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన తలసాని.. మాజీ ఎమ్మెల్యే ప్రసూనతో మాట్లాడారు.

# జాగృతి రైల్ రోకో నిరవధిక వాయిదా..

**సర్కార్ కు వారం గడువు**

**హైకోర్టులో కేవియట్ వేసి బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ ఇవ్వాలి**

**రిజర్వేషన్ల పెంపు బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలిపి ఆర్డినెన్స్ ఇవ్వాలి**

**ఆర్డినెన్స్ పాస్ చేసేలా బీజేపీ రాష్ట్ర నేతలు చొరవ తీసుకోవాలి**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



**విశ్వంభర, హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం బీసీ బిడ్డలు, తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ విజయం అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆర్టినెన్స్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటన చేసిన నేపథ్యంలో ఈ నెల 17వ తేదీన తాము నిర్వహించతలపెట్టిన రైల్ రోకోను నిరవధిక వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. ఇవాళ హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన కవిత.. ప్రభుత్వం తీసుకువచ్చే ఆర్డినెన్స్ ను ఆమోదించకుండా గవర్నర్ ఆపితే మళ్లీ రైల్ రోకో తప్పదని హెచ్చరించారు.

**హైకోర్టులో కేవియట్ వేసి బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ ఇవ్వాలి..**

బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న చిత్తశుద్ధి రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటే హైకోర్టులో కేవియట్ దాఖలు చేసి ఆర్డినెన్స్ జారీ చేయించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ తో తెలంగాణ జాగృతి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించిందన్నారు. యూపీఎఫ్ తో కలిసి అన్ని కుల సంఘాలను కలుపుకొని రౌండ్ టేబుల్ సమావేశాలు, ఐక్య ఉద్యమాలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచామన్నారు. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లోనే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కిందని.. తమ ఉద్యమాలకు దిగివచ్చి రాష్ట్ర శాసనసభ, శాసన మండలిలో రెండు బిల్లులు ప్రవేశ పెట్టిందన్నారు.

అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లుల ఆమోదం కోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈనెల 17న రైల్ రోకోకు పిలుపునిచ్చామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీకి వెళ్లి ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్, బీజేపీల వైఖరిని ఎండగట్టామన్నారు. తమ ఒత్తిడికి తలొగ్గే రాష్ట్ర కేబినెట్ బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తూ చట్ట సవరణ చేసిందన్నారు. ఇది నూటికి నూరుపాళ్లు తెలంగాణ జాగృతి సాధించిన విజయమన్నారు. సవరణ బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలిపి ఆర్డినెన్స్ జారీ తన మర్యాదను నిలబెట్టుకోవాలన్నారు. వెంటనే ఆమోదం తెలిపేలా రాష్ట్ర బీజేపీ నాయకులు గవర్నర్ పై ఒత్తిడి పెంచాలన్నారు.

కాంగ్రెస్ పార్టీకి బీసీ రిజర్వేషన్ల అమలుపై చిత్తశుద్ధి ఉంటే 18 నెలలు ఎందుకు ఆగారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తెస్తామన్న ప్రభుత్వ ప్రకటనతో తాము పిలుపునిచ్చిన రైల్ రోకోను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని ప్రకటించారు. గవర్నర్ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపి ఆర్డినెన్స్ జారీ చేయకపోతే మళ్లీ ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదన మాత్రమే చేశారని, విద్య, ఉద్యోగాల్లోనూ రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. రిజర్వేషన్ల పెంపు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపేలా బీజేపీ నేతలు కృషి చేయాలన్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ తో పాటు బీజేపీ నేతలు ప్రజల ముందు దోషులుగా నిలబడాల్సి వస్తుందని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కేంద్ర మంత్రి బండి సంజయ్ తీసుకోవాలన్నారు. షెడ్యూల్ 9లో బీసీ రిజర్వేషన్లను చేర్పించి రాజ్యాంగ పరమైన భద్రత కల్పించాలన్నారు. అప్పుడే ఎస్సీ, ఎస్టీల మాదిరిగా బీసీలకు రిజర్వేషన్లు అమలవుతాయన్నారు. బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుందా అని వారం రోజుల పాటు ఒక కంట కనిపెడుతామన్నారు. గవర్నర్ ఆర్డినెన్స్ కు ఆమోదం తెలుపుతారని ఆశిస్తున్నానని.. లేనిపక్షంలో మళ్లీ ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. అనేక రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థ న్యూట్రల్ గా వ్యవహరించడం లేని విషయం అందరికీ తెలిసిందేనన్నారు.

బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ జారీ చేస్తే దానిని ఎవరైనా వ్యతిరేకిస్తే వారి ఇండ్ల ముందు చావు డప్పు కొడుతామని యూపీఎఫ్ కన్వీనర్ బొల్లా శివశంకర్ హెచ్చరించారు. సమావేశంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, నాయకులు రూప్ సింగ్, వరలక్ష్మీ, లలితా యాదవ్, సంపత్ గౌడ్, కొట్టాల యాదగిరి, నరేందర్ యాదవ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

**జాగృతి నాయకులను అడ్డుకునే ప్రయత్నం చేసిన పోలీసులు..**

మింట్ కాంపౌండ్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, ట్యాంక్ బండ్ పై గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసేందుకు వెళ్తోన్న తెలంగాణ జాగృతి నాయకులను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ర్యాలీ అనుమతి లేదని.. ట్యాంక్ బండ్ పైకి వెళ్లొద్దని ఆంక్షలు విధించారు. దీంతో పోలీసులతో జాగృతి నాయకులు వాగ్వాదానికి దిగారు. రిజర్వేషన్ల పెంపు బీసీల దశాబ్దాల ఆకాంక్ష అని.. రాష్ట్ర కేబినెట్ గతంలో చేసిన చట్టాన్ని సవరిస్తూ తీర్మానం చేసిన నేపథ్యంలో మహనీయులకు నివాళులర్పించే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత నివాసం నుంచి ట్యాంక్ బండ్ కు ర్యాలీగా బయల్దేరి వెళ్లారు.

# యువ సివిల్ ఇంజినీర్లు వినూత్నంగా ఆలోచించాలి

**వాతావరణమార్పులు, పట్టణీకరణ, కాలుష్య సమస్యలకు**
**పర్యావరణహిత నిర్మాణాలే పరిష్కారం**
**2024%-%25లో నిర్మాణ రంగం వృద్ధి రేటు 11.97 శాతం**
**కాంపోజిట్ అండ్ స్టీల్ స్ట్రక్చర్స్ నిర్మాణాలకు ప్రోత్సాహం**
**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ం**



**విశ్వంభర హైదరాబాద్ :** ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, పట్టణీకరణ, కాలుష్యం, కర్బన ఉద్గారాల పెరుగుదల తదితర ఎన్నో సమస్యలకు పర్యావరణహిత నిర్మాణాలు పరిష్కారం చూపుతాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందని, ఈ ప్రయాణంలో భాగస్వామ్యం కావాలని సివిల్ ఇంజనీర్లను కోరారు. మూడున్నరేళ్లలో 5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు పంపిణీ చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్(హైదరాబాద్) సెంటర్ ఆధ్వర్యంలో రాయదుర్గంలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో "నెక్స్ట్ – జెన్ హైరైస్ బిల్డింగ్స్ (అడ్వాన్స్మెంట్స్ ఇన్ కాంపోజిట్ %డ% స్టీల్ స్ట్రక్చర్స్)" అనే అంశంపై నిర్వహించిన రెండ్రోజుల జాతీయ సదస్సును ఆయన శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. "2024%–%25 ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి రేటును నమోదు చేసి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ?80,000 కోట్లకు పైగా ఆదాయాన్ని సమకూర్చింది. రాష్ట్ర సేవల స్థూల విలువ జోడింపులో ఇది 24.9 శాతం. ఈ గణాంకాలు తెలంగాణ నిర్మాణ రంగ ప్రగతికి నిదర్శనం" అని ఈ సందర్భంగా మంత్రి వివరించారు.

"ఇటీవల కాలంలో దేశంలోని అన్ని మెట్రో నగరాల్లో హైరైస్ భవన నిర్మాణాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. మన హైదరాబాద్‌లో 100 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న భవనాల సంఖ్య 200 కంటే ఎక్కువగా ఉంది. మరో 250 భవనాల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. ఇలాంటి తరుణంలోనే మనం



పర్యావరణహితంగా అడుగులు వేయాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ తరహ భారీ భవనాల నిర్మాణంలో రీన్‌ఫోర్స్ సిమెంట్ కాంక్రీట్(ఆర్ సీసీ) నిర్మాణాలకు బదులుగా కాంపోజిట్ %డ% స్టీల్ స్ట్రక్చర్స్ కు ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు. "కంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ వినియోగం వల్ల భవనం పూర్తయ్యేందుకు పట్టే సమయం 40 శాతం, భారం 30 శాతం తగ్గుతుంది. భూకంపాలను సమర్థవంతంగా తట్టుకోగలవు. నిర్మాణ సమయంలో వెలువడే కాలుష్యం తగ్గుతుంది. మరీ ముఖ్యంగా... పునర్వినియోగం వల్ల సర్క్యులర్ ఎకానమీ వృద్ధి చెందుతుంది" అని చెప్పారు. "తెలంగాణలో ఆవిష్కరణలు కేవలం మాటలకే పరిమితం కావడం లేదు. ఆచరణలోనూ చూపిస్తున్నాం. భావితరాల కోసం కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ నిర్మాణాలను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నాం. ఇందుకు నగరవాసులకు అందుబాటులోకి తెచ్చిన స్టీల్ వంతెనలు గొప్ప ఉదాహరణ. నిర్మాణ రంగంలో ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ వినియోగం, బిల్డ్ నౌ పోర్టల్ ద్వారా నిర్మాణ అనుమతుల్లో వేగం, జవాబుదారీతనం, విశ్వాసాన్ని పెంపొందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం" అని పేర్కొన్నారు. కాంపోజిట్ స్టీల్ హై–రైజ్ డిజైన్‌పై జాతీయస్థాయిలో ఒకే రకమైన మార్గదర్శకాలు(కోడ్) తెచ్చేలా కేంద్రం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్)తో కలిసి పని చేస్తామన్నారు. సాంప్రదాయబద్ధంగా కాకుండా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వినూత్నంగా ఆలోచించాలని, కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు మా ప్రభుత్వం ఎల్లపుడూ సిద్ధంగా ఉంటుందని యువ సివిల్ ఇంజనీర్లకు సూచించారు. స్మార్ట్ నగరాలు, స్థిరమైన గృహనిర్మాణం, సుస్థిర మౌలిక సదుపాయాల కల్పన ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేరుస్తామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ప్రతినిధులు ఎస్ జీఎస్ మూర్తి, మహేందర్ రెడ్డి, శేషాద్రి, కాశీరాం, నర్మదా, రమేష్, భీం రావు తదితరులు పాల్గొన్నారు.

www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా...

# వీధి కుక్కల దాడి 9 మందికి గాయాలు



**విశ్వంభర, మెట్‌పల్లిః** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణం లోని 14వ వార్డు బోయవాడలో ఉదయం నిఖిల్ భారత్ కాన్వెంట్ స్కూల్ దగ్గర పిచ్చి కుక్కలు దాడి చేసి ఏడుగురు విద్యార్థులను ఇద్దరు కాలనీ వాసులను కాటు వేయడం జరిగింది స్థానికులు పిల్లలను హుటాహుటిన హాస్పిటల్ వైద్యాన్ని అందిస్తున్నారు బోయవాడలో వీధి కుక్కల స్వైరవిహారం చేస్తున్నాయని మున్సిపల్ అధికారులు స్పందించి వీధి కుక్కలను కట్టడి చేసి కుక్కల భారీ నుండి కాలనీవాసులను పిల్లలను కాపాడాలని కోరారు పట్టణంలో కుక్కలు కోతుల బెడద ఎక్కువ ఉందని మున్సిపల్ అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునావృత్తం కాకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# కార్మికులపై పని భారం వద్దు



**విశ్వంభర, హైదరాబాద్ః** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వంటి నాలుగు లేబర్ కోడ్ వల్ల కార్మిక వర్గం హక్కు ప్రమాదంలో పడ్డాయి ఈ నాలుగు లేబర్ కోడ్ వల్ల ఎనిమిది గంటల నుంచి పది గంటల వరకు పని చేయాల్సి వస్తుంది దీనివల్ల తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది ఈ కొత్త చట్టాల ప్రకారం కార్మికులు తమ హక్కుల కోసం సమ్మె చేయడానికి అనేక ఆటంకాలు ఉన్నాయి 100 మంది కంటే తక్కువ మంది కార్మికులు పనిచేస్తున్న సంస్థల నుండి వారిని తొలగించడం యాజమాన్యాలకు సులభం అవుతుంది అలాగే పదిమంది కంటే తక్కువ కార్మికులు పనిచేస్తున్న కంపెనీలో వృత్తిపరమైన భద్రత ,ఆరోగ్య, సంక్షేమం వంటి హక్కులు కోల్పోతారు అలాగే ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాటిట్యూటీ రక్షణ లేకుండా పోతుంది కేంద్ర ప్రభుత్వం పరిధిలో పని చేస్తున్న వంటి కోటి మందికి పైగా కార్మికులకు ప్రయోజనం లేకుండా పోతుంది ఈ నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే విరమించుకోలి లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్ర స్థాయికి తీసుకెళ్తామని జన్ వికాస్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి అనిల్ కుమార్ ప్రకటన లో పేర్కొన్నారు.

# నిరుపయోగంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు



**విశ్వంభర, చింతపల్లి:** చింతపల్లి మండలం అనాజిపురం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగంగా ఉన్నాయని బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణాలు పూర్తయినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయడంలో జాప్యం చేస్తుందని మండిపడ్డారు. నిర్మాణాలు పూర్తయి నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఇండ్ల పంపిణీ గురించి పట్టించుకోకపోవడం అమానుషం అన్నారు. వర్షాకాలం కావడంతో ప్రస్తుతం నివసిస్తున్న ఇండ్లు శిథిలా వ్యవస్థకు చేరి ఎప్పుడు కూలిపోతాయో అన్న భయంతో గ్రామ ప్రజలు ఆవేదన చెస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గతంలో ఎంపిక చేసిన అర్హుల జాబితా ప్రకారం ఇండ్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

# అరూరు గ్రామంలో గురుపూజోత్సవం



**విశ్వంభర, వలిగొండః** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురు పూజోత్సవం ప్రాథమిక పాఠశాలలో జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్య వర్గ,సభ్యులు సీఎన్ రెడ్డి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ అమ్మానాన్నల తర్వాత మనకు గురువే నని మన ఎదుగుదలకు మన భవిష్యత్తు తీర్చిదిద్దేది మనం సమాజంలో అందరికీ ఉపయోగపడేలా ఈ దేశానికి ఉపయోగపడేలా తల్లిదండ్రుల తర్వాత గురువే అని చెప్పి గురువు చెప్పినట్టు విని పిల్లల లు ఎంతోభవిష్యత్తు స్థాయికి ఎదిగి దేశానికి ఉపయోగపడేలా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు,విద్యార్థులు కొత్త రామచందరు,,బీజేపీ ఆరూరు గ్రామ శాఖ అవుల బిక్షపతి,కృష్ణ యాదవ్, పాల్గొన్నారు.

# ఘనంగా బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు



**విశ్వంభర, మర్పల్లిః** మర్పల్లి మండలంలోని కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలం లోని బీజేపీ ఆఫీసు వద్ద కేకులు కట్ చేశారు. అలాగే ప్రభుత్వ హాస్పిటల్ లో నీ పేషంట్ లకు అరటిపండ్లు, బిస్కెట్, బ్రెడ్ లు పంపిణీ చేశారు. జిల్లా కార్యదర్శి మల్లేష్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు. శ్రీధర్ రెడ్డి జైపాల్ సుభాష్ మధుకర్ శేఖర్, శ్రీకాంత్ సంతోష్ కళ్లెం మహేందర్ రెడ్డి చంద్రశేఖర్ పాల్గొనడం జరిగింది తదితరులు పాల్గొన్నారు.

# మెట్లైఫ్‌కి ఉత్తమ కంపెనీగా గుర్తింపు

**విశ్వంభర, బషీర్ బాగ్ :** మెట్లైఫ్,ఒక ఆర్థిక సేవల సంస్థ,ఇండియాలోని 'గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా' సంస్థచే 2025 సంవత్సరానికి ఇండియాలో అత్యుత్తమ కంపెనీలలో ఒకటిగా గుర్తించబడిందనీ పేర్కొంది. ఇది బీమా రంగంలో మొదటి స్థానం, మొత్తం ర్యాంకింగ్లో ఆరవ స్థానాన్ని సంపాదించిందనీ వెల్లడించింది. ఈ గుర్తింపు మెట్లైఫ్ సంస్థ తమ ఉద్యోగుల కోసం అర్థవంతమైన, సమవేశాత్మకమైన సంస్కృతిని నిర్మించాలనే కట్టుబాటును ప్రతిబింబిస్తుందనీ, ఇక్కడ ఉద్యోగులు విలువైనవారిగా భావించబడుతూ, ప్రేరణ పొందుతూ, అభివృద్ధి చెందేలా ఉన్నారనీ పేర్కొంది. ఈ గుర్తింపు ఉద్యోగ అనుభవం, మనుషులపై దృష్టి పెట్టిన ఉత్తమ విధానాలను అమలు చేసిన సంస్థలను వెలికితీస్తుందనీ ప్రతి సంవత్సరం గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియాలోని సంస్థలను ఉద్యోగుల అభిప్రాయాలు, ప్రజా విధానాల ఆడిట్ ద్వారా ఖచ్చితమైన విధానంతో అంచనా వేస్తుందనీ పేర్కొంది. విశ్వసనీయత కలిగిన సంస్థ సంస్కృతులు ఎంతగా ప్రోత్సహించబడుతున్నాయో అర్థం చేసుకోవడమే దీని ఉద్దేశ్యం అని గ్రేట్ ప్లేస్ టు వర్క్ సంస్థ గత మూడు దశాబ్దాలుగా ఉద్యోగ అనుభవం, ప్రజా విదానాలపై పరిశోధనలు చేస్తుందని పేర్కొంది.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయిస్తాః ఎమ్మెల్యే అమిలినేని

**విశ్వంభర, కళ్యాణదుర్గంః** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రతి ఒక్కరు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి, వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా, పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది, ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం చేపట్టామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు కళ్యాణదుర్గం రూరల్ మండలం యర్రంపల్లి గ్రామంలో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలు, వారికి ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మండల పార్టీ నాయకులు, అన్ని శాఖల అధికారులతో కలసి పాల్గొనగా మహిళలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గరుడాపురం గ్రామ చెరువు కట్టపై



ఉన్న మహర్షి వాల్మీకి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, కనకదాసు విగ్రహాలకు పూలమాల వేసి ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇల్లు మంజూరు చేయిస్తామని, గ్రామంలో విద్యుత్ స్థంబాలు కూడా వారంలో ఇచ్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని, కాలనీలో సీసీ రోడ్లు లేని చోట త్వరలోనే సీసీ రోడ్లు, డ్రైనేజిలు వేయించి సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఒక్కో ఇంట్లో నలుగురు, ఐదుగురు చదువుతున్న కుటుంబాలకు కూడా తల్లికి వందనం వంద శాతం వచ్చిందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వారి ఖాతాల్లోకి నగదు జమచేయడం జరుగుతుందన్నారు. సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా సమస్యలు తెలుసు కునేందుకు ఇంటింటికి వెళుతుంటే ఎమ్మెల్యే, అధికారులతో కలసి తమ ఇంటి దగ్గరికే వచ్చి సమస్యలు తెలుసుకుంటుండడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలోనూ పర్యటిస్తామని తెలిపారు.

# రామన్నపేటను మళ్ళీ నియోజకవర్గంగా ప్రకటించాలి

**విశ్వంభర, రామన్నపేట:** దేశ తొలి సార్వత్రిక ఎన్నికల నాటి నుండి 52 ఏళ్ల పాటు అసెంబ్లీ నియోజకవర్గంగా కొనసాగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని రామన్నపేట నియోజకవర్గం ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1952లో తొలిసారిగా అసెంబ్లీ నియోజక వర్గంగా ఏర్పడిన రామన్నపేట నియోజక వర్గానికి 2004 వరకు 13సార్లు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏడుసార్లు, కమ్యూనిస్టులు ఆరుసార్లు విజయం సాధించడం జరిగింది. 2004 వరకు రామన్నపేట, మోత్కూర్, గుండాల, ఆత్మకూర్ (ఎం), వలిగొండ మండలాలతో నియోజకవర్గంగా ఉన్న రామన్నపేట నియోజకవర్గం 2009 నియోజకవర్గాల పునర్విభజనతో రద్దయి 2009లో పునర్విభజనతో నాలుగు ముక్కలై చరిత్రలో కలిసిపోయింది. వలిగొండ మండలం భువనగిరి నియోజకవర్గంలో, రామన్నపేట నకిరేకల్ (ఎస్సీ) నియోజకవర్గంలో, మోత్కూర్ తుంగతుర్తి(ఎస్సీ)లో, గుండాల, ఆత్మకూర్(ఎం) మండలాలు ఆలేరు(జనరల్) నియోజకవర్గంలో కలువడంతో కనుమరుగైన రామన్నపేట కేంద్రం తాలుకాగా, మున్సిపాల్టీగా, గ్రేడ్-1 పంచాయతీగా, మండల కేంద్రంగా ప్రస్థానం సాగించింది. కాబట్టి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సదుపాయాలు ఉన్న రామన్నపేట నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలి అని యువజన సంఘాల నాయకుడు జెట్టి శివ ప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు.

లేని యెడల రామన్నపేటలోని సబ్బండ వర్గాల ఆధ్వర్యంలో ఉవ్వెత్తున ఉద్యమాలు చేసి యువకులను, ఉద్యోగులను, మేధావులను అందరిని ఏకం చేసి తెలంగాణ కోసం ఏ విధంగా ఉద్యమం చేసామో అంతకు రెట్టింపు ఉత్సహంతో రామన్నపేట గడ్డపై ఉద్యమాలు చేస్తామని తెలియజేసారు.



# తెలంగాణ కరాటే క్రీడాకారుడికి అంతర్జాతీయ స్థాయిలో రజత పతకం

**సన్మానించిన రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

**విశ్వంభర, బోడుప్పల్:** మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మునిపాల రామానుజ ప్రణవ్ అనే యువ క్రీడాకారుడు 9వ సౌత్ ఏషియా కరాటే ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరఫున పోటీపడి రజత పతకాన్ని సాధించి దేశ గౌరవాన్ని పెంచాడు. ప్రణవ్, బోడుప్పల్‌లోని అమ్మసాని వెంకటరెడ్డి కాలనీలో నివాసముండే మునిపాల పురుషోత్తం, మునిపాల జయంతి దంపతుల కుమారుడు. బోడుప్పల్ నుంచి రోజూ కూకట్‌పల్లిలోని నిజాంపేట్ ప్రాంతానికి ప్రయాణించి అక్కడ "మై దుజో" అనే కరాటే ట్రైనింగ్ క్యాంప్‌లో శిక్షణ తీసుకుంటున్నాడు. నేషనల్ కరాటే కోచ్ మరియు సౌత్ ఇండియా



కరాటే ఫెడరేషన్ సెక్రటరీ శ్రీ కీర్తన్ కొండ్రు ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న ప్రణవ్, ఇటీవల శ్రీలంకలోని కొలంబోలో జూన్ 5 మరియు 6 తేదీల్లో జరిగిన 5వ సౌత్ ఏషియన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరఫున పాల్గొని రజత పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ సందర్భంగా ప్రణవ్‌ను తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేకంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ప్రణవ్ భారత్ నుంచి మరిన్ని అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని దేశ గౌరవాన్ని మరింతగా పెంచాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రణవ్ కుటుంబ సభ్యులు, శిక్షకులు, స్నేహితులు అతనిపై బోడుప్పల్ లో నివాసం ఉంటూ దేశానికే గౌరవాన్ని తీసుకొచ్చావని గర్వం వ్యక్తం చేశారు.

# బోనాలకు ఏర్పాట్లు చేయాలని కమిషనర్‌కు వినతి

**విశ్వంభర, మేడిపల్లి:** బోనాల పండుగను పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న దేవాలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు. ఈ నెల 20వ తేదీన బోనాల పండుగ జరగనున్న నేపథ్యంలో, ప్రజల ఆత్మీయతకు అద్దంపట్టే విధంగా ఆలయాల వద్ద పూల అలంకరణ, రంగుల వెలిగింపులు, విద్యుత్ దీపాలు, శబ్ద వ్యవస్థల ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులు కోరారు. ముఖ్యంగా మహిళలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగలో పాల్గొనే విధంగా ఆలయాల వద్ద పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు, తాత్కాలిక శౌచాలయాలు ఏర్పాటు చేయాలని, దేవాలయాలకు వెళ్లే రహదారులపై గుంతలు పూడ్చి, స్ట్రీట్ లైట్లను పునరుద్ధరించాలంటూ నగర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరిమహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, లేతకుల మాధవి రఘుపతి రెడ్డితో కలిసి మున్సిపల్ కమీషనర్ త్రిలేశ్వర్ రావుకు వినతిపత్రం అందచేశారు. గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన తీరును గుర్తుచేసిన బీఆర్ఎస్ నాయకులు, ఈ ఏడాది కూడా అదే ఉత్సాహంతో, ప్రజల మనోభావాలకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్



అధ్యక్షులు ప్రభు, జావీద్ ఖాన్, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, బాలరాజు,యాసారం శ్రీనివాస్, కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, గడీల జగన్ రెడ్డి, శ్యామల నరసింహ, అశోక్, సతీష్, మల్లం వెంకటేష్ గౌడ్, ఉపేందర్, కిరణ్ నాయక్, శంకర్ రావు, పాశం నరేందర్, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పట్టణంలో భారీ ర్యాలీ

**ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ వి. విజయలక్ష్మి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ**

**విశ్వంభర,షాద్ నగర్ః** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డాక్టర్ వి విజయలక్ష్మి షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు హెల్త్ స్లొగన్స్ చెప్పుకుంటూ షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి షాద్ నగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ వి విజయలక్ష్మి మాట్లాడుతూ ఈరోజు మనము ఒక ముఖ్యమైన గ్లోబల్ అవసరాన్ని గుర్తిస్తాము అదే వరల్డ్ పాపులేషన్ డే. ప్రతి ఏడాది జూలై 11న జరుపబడే ఈరోజు మనకు ప్రపంచ జనాభా పెరుగుదల దాని ప్రభావాలు,మన బాధ్యతలపై అవగాహన కల్పిస్తుంది. ప్రపంచ జనాభా దినోత్సవం ఎందుకు జరుపుకుంటాం ప్రపంచ జనాభా పెరుగుదల,దాని ప్రభావాలు,మరియు వాటిపై అవగాహన కల్పించేందుకు ఈరోజు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరము ప్రపంచ జనాభా దినోత్సవం యొక్క ఇతివృత్తం ప్రణాళిక బద్ధమైన మాతృత్వం గర్భాదారుల మధ్య ఆరోగ్య కరమైన సమయం మరియు అంతరం. ఇది ముఖ్యంగా.




జనసంఖ్య నియంత్రణ అవసరం,కుటుంబ సంక్షేమం, లింగ సమానత్వం మరియు వనరుల పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించడం జరిగింది అని, ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీ మొట్టమొదట 1989లో మొదలైంది. అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటారని డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. మన సమాజంలో యువతకు వారి జీవితాలు,వారి కుటుంబ ఆకాంక్షలను,సాఫీగా సాధించేందుకు, అవకాశాలు కల్పించడం,ఒక సమానత్వము,ఒక ఆశాపూరిత ప్రపంచంలాంటి సృష్టికి మార్గం చూపడమే ప్రధాన సంకల్పం అని డాక్టర్ విజయలక్ష్మి చెప్పారు. యువతకు సరైన విద్య, ఉద్యోగ,ఆరోగ్య సంరక్షణ, యువత వారు అనుకున్న కుటుంబాన్ని నిర్ణయం చేసుకునే హక్కులు కల్పించాలి అని,ఆరోగ్యం కోసం ఒక దృఢమైన వాతావరణాన్ని నిర్మిద్దాం అని, ఒక సారూప్యమైన ప్రపంచం, అందుబాటులో ఉండాలి అని, సామాన్యులకు ప్రత్యేక సేవలు అందించాలి అని,సమానత్వ అధ్యాయాలు పెంచాలని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల్ వైద్యాధికారులు డాక్టర్ స్రవంతి,డాక్టర్ రాఘవేందర్,ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారులు డాక్టర్ సత్యనారాయణ,డాక్టర్ కార్తీక్, డాక్టర్ జగదీష్ ,డాక్టర్ సంధ్య , డాక్టర్ ప్రవీణ,డాక్టర్ బిందు, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు,బూర్గుల పి హెచ్ ఎన్ మహేశ్వరి,హెల్త్ సూపర్వైజర్లు అమృత, శ్రీరామ,చంద్రకళ, హెల్త్ అసిస్టెంట్ రెడ్యానాయక్, ఆఫీస్ సిబ్బంది రవికుమార్, గౌస్,లింగం మరియు ఏఎన్ఎంలు మరియు ఆశాలు పాల్గొన్నారు.

# ద్వారకా నగర్‌లో సీసీ రోడ్ల శంకుస్థాపన

**విశ్వంభర, చెంగిచెర్ల:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల 1వ డివిజన్‌లోని ద్వారకా నగర్ కాలనీ ఫేజ్-1 ప్రాంతంలో శుక్రవారం నాడు సీసీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ పాల్గొని శంకుస్థాపన చేశారు. భవిష్యత్‌లో కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ చందర్ గౌడ్, శివశంకర్, కాలనీ అధ్యక్షులు, కార్యదర్శి మరియు కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున కాలనీవాసులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు సీసీ రోడ్ నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చిన నాయకులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



# లక్ష్మమ్మ మృతికి నివాళులర్పించిన సబితా ఇంద్రారెడ్డి



**విశ్వంభర.మహేశ్వరం:** మహేశ్వరం మండల కేంద్రం మహేశ్వరం గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్ తల్లి. కర్రోళ్ల.లక్ష్మమ్మ మరణించిన విషయం తెలుసుకున్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హుటాహుటిన మహేశ్వరం గ్రామం చేరుకుని లక్ష్మమ్మ పార్థివ దేహం పై పూలమాల వేసి నివాళులర్పించి చెంద్రయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిలకమర్రి నరసింహ, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్, పిఎసిఎస్ చైర్మన్ మంచే. పాండు యాదవ్, వైస్ చైర్మన్ దేవరపల్లి. వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ కాడమోని ప్రభాకర్,సీనియర్ నాయకులు రాం రెడ్డి, పోతర్ల అంబయ్య యాదవ్,మునగపాటి నవీన్, దేవుల నాయక్, ఎంఎ షమీర్, సీతారాం నాయక్, సిల్వా రెడ్డి, రవీనా నాయక్, చెంద్ర శేఖర్ రెడ్డి,కాకి కుమార్, కటికల శ్రీను, కట్నం పర్వతాలు,యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు దుద్దు కృష్ణ యాదవ్,శివ మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**విశ్వంభర, డిండిః** డిండి మండల కేంద్రంలో 2023 సాధారణ ఎన్నికల్లో బీసీ లకు స్థానిక ఎన్నికలలో 42% రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థలో బీసీ లకు 42% రిజర్వేషన్ ల ఆర్డినెన్సు తెచ్చినందుకు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డ మీది సాయి ఆధ్వర్యంలో నేడు డిండి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి డిండి మండల కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించడం ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వారికి పార్టీ పరంగా ప్రభుత్వం పరంగా ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత బి ఆర్ ఎస్ కేసీర్ ప్రభుత్వం బీసీలను ఓట్ల కోసం వాడుకున్నారే తప్ప వాళ్ళ అభ్యున్నతి కోసం పాటు పడలేదన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం రాములు నూంక వెంకటేష్,మేకల కాశన్న బాధమొని శ్రీనివాస్ గౌడ్, ఖలీం, ఉమర్, ఖయ్యూమ్, సలీం, శ్రీనివాసులు,సాయిబాబు,పర్వతాలు,వేణుగోపాల్,షబ్బీర్,తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భగవంతు రావు కుటుంబ సభ్యులకు పరామర్శ



**విశ్వంభర, డిండిః** డిండి మండల పరిధిలోని రుద్రాయిగూడెం గ్రామానికి చెందిన దొంతినేని భగవంతు రావు గత కొన్ని రోజుల క్రితం మరణించగా నేడు వారి స్వగృహంలో రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తో కలిసి దొంతినేని భగవంతు రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు ఉప్పలకు ఆహ్వానం



**విశ్వంభర, నాగోల్ః** బోనాల పండుగ సందర్భంగా నాగోల్ మహంకాళి, పోచమ్మ బోనాల పండుగ కు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని నాగోల్ లోని ఉప్పల క్యాంపు కార్యాలయంలో టి పీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త కి ఆహ్వానం అందజేసిన నవ చైతన్య యువజన సంఘం నాయకులు ప్రదీప్, బంటి , ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.

# ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**విశ్వంభర, పరిగి:** కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన సందర్భంగా పరిగి పట్టణంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ ఆధ్వర్యంలో భాజపా నాయకులు పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బూనేటి మారుతి కిరణ్ మాట్లాడుతూ.. కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ ని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇకముందు విద్యా, వైద్య ఆరోగ్యం పట్ల సేవకు అధిక ప్రాధాన్యతిస్తూ సామాజిక స్పృహ తో సమాజ సేవ చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు, పరిగి అసెంబ్లీ కన్వీనర్ నరసింహ, బిజెపి నాయకులు చంద్రలింగం, ఆంజనేయులు, రామ్ రెడ్డి, రమేష్ కుమార్, శ్యాంసుందర్, రాజశేఖర్, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు వాణి, వివిధ మండలాల భాజపా అధ్యక్షులు శ్రీనివాస్, వెంకటేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, భాజపా నాయకులు శ్రీను, శ్రీరామ్ ,భీమయ్య, నరసింహ ప్రకాష్ ,సాయి, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పిసిఎల్ ఆధ్వర్యంలో పచ్చదనం-పరిశుభ్రత మీద పోటీలు



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్.పి.సి.ఎల్ ఆధ్వర్యంలో పచ్చదనం-పరిశుభ్రత మీద పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినులకు వ్యాస రచన, చిత్రలేఖనం తదితర అంశాలలో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి హెచ్.పి.సి.ఎల్ మేనేజర్ చేతుల మీదుగా బహుమతులు, ఉపాధ్యాయులకు జనపనారతో చేసిన చేతి సంచులు పంపిణీ చేశారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం



**విశ్వంభర,మహబూబాబాద్ః** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని 2025 జూలై 11వ తేదీన ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్, జిల్లా జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్ లు సంయుక్తంగా ప్రారంభిఒచిన ర్యాలీ, జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి నుంచి నెహ్రూ సెంటర్ వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ, జనాభా నియంత్రణ అవసరాన్ని గురించి ప్రజల్లో చైతన్యం పెంచడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునని తెలిపారు. ప్రతి సంవత్సరం జూలై 11న "ప్రపంచ జనాభా దినోత్సవం" గా జరుపుకుంటున్నామని జనాభా పెరుగుదల - ప్రపంచ సవాళ్లుకు మూలమని పెరిగిపోతున్న జనాభా సమస్య(జనాభా విస్ఫోటనం ) దాని వల్ల కలిగే నష్టాల గురించి(నిరుద్యోగం, పౌష్టిక ఆహార లోపం, ఆకలి చావులు ) విద్యార్థులకు, యువతకు, ప్రజలకు, సమావేశాల ద్వారా, సమాజాన్ని చైతన్యము చేయడం ద్వారా, ప్రజలను భాగస్వామ్యం చేయడం ద్వారా, జనాభాను స్థిరీకరించడం జరుగుతుందని, అందుకే ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం జూలై 11న ఒక నినాధం ద్వారా ప్రపంచ ప్రజలకు సందేశం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. కుటుంబ నిర్వహణ, సురక్షిత మాతృత్వం, ఆరోగ్యపూరిత జీవనశైలిపై వివిధ సందేశాలతో ర్యాలీ కొనసాగింది. జనాభా నియంత్రణపై అవగాహన కల్పించేందుకు పంచాయతీ స్థాయిలో కూడా సమగ్ర కార్యక్రమాలు ఈ నెల 18 వ తేదీ వరకు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.జిల్లా జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ జనాభాను అరికట్టడం ద్వారా వనరులను సక్రమమైన పద్ధతులలో వినియోగిస్తూ, యువతారానికి ఉద్యోగ, ఉపాధి కల్పిస్తూ, దేశాన్ని అభివృద్ధి పదములో నడుపుటకు ఎంతగానో దోహదం చేస్తుందని పేర్కొంటూ, అర్హులైన దంపతులు బిడ్డకు ,బిడ్డకు మధ్య ఎడం కోసం తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించి, మరొక ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వవచ్చని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక ఐఎంఏ హాల్ లో జరిగిన సమావేశానికి జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన జరిగిన సమావేశములో కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి అభినందనలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మినారాయణ, వైద్యాధికారులు, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్,ఆశా నోడల్ ఆఫీసర్ సక్కుబాయి,ఆరోగ్య విద్యాభోధకులు కె.వి. రాజు, శారధ, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, లోక్య, మనోహర, అరుణ్, అనిల్ ఆరోగ్య కార్యకర్తలు. ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మరింత వేగంగా చేపట్టాలి**
**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**

**విశ్వంభర, మహబూబాబాద్ః** జిల్లాలో శుక్రవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోవిస్తృతంగా పర్యటించారు, మరిపెడ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణంలోని 9వార్డు లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, హెల్త్ సబ్ సెంటర్స్ లలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల మార్పుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను అప్రమత్తం చేయాలని అవసరం ఉన్నచోట వైద్య పరీక్షల క్యాంపు నిర్వహించాలని,ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించాలని సూచించారు, గ్రామపంచాయతీలు మున్సిపల్ పరిధిలో అన్ని గ్రామాలలో పరిశుభ్రత వారోత్సవాలు నిర్వహిస్తూ షెడ్యూలు ప్రకారం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు, అన్ని వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, ముందసుగా తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు, మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ల వివరాలను పరిశీలించారు,మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు,సాధారణ ప్రసవలను ప్రోత్సహిం చాలని, మాత శిశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతుందని ప్రభుత్వ సూచించిన దశలవారీగా నిర్మాణం పూర్తి అయిన ఇండ్ల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి బిల్లులు త్వరగా పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు, మరిపెడ పట్టణంలోని తొమ్మిదవ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇంటిని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడా రు, మరింత వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి, హౌసింగ్ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు



# అభివృద్ధి పనులలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం: కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి




**విశ్వంభర, ఎల్బీనగర్ః** అభివృద్ధి పనులలో ప్రజల భాగస్వామ్యం ఉంటే ఆ పనులు త్వరగా పూర్తి అవుతాయని సరూర్నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ అన్నారు. శుక్రవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్ ని మర్యాద పూర్వకంగా కలిసారు. డివిజన్‌లో చేపట్టవలసిన కీలక అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రధానంగా జోనల్ కమిషనర్‌తో పలుఅంశాలు చర్చించడం జరిగిం దన్నారు.ముఖ్యంగా సీఎం రోడ్ విస్తరణ,50 అడుగులా?60 అడుగులా? 80 లేదా 100 అడుగుల విస్తరణ కావాలా అనే అంశంపై స్పష్టత కోరారు. చౌడి సర్కిల్ బ్యూటిఫికేషన్ - పాత భవనం ప్రమాదకర స్థితికి చేరింది. భవనం ఎప్పుడెప్పుడు కూలి పోతుందో అన్న భయం స్థానికుల్లో నెలకొంది అని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సరూర్‌నగర్ చెరువు బండ్ పునరుద్ధరణ బలోపేతం – చెరువు పరిసరాలను పునరు ద్ధరించి ప్రజలకు మంచి వాకింగ్, ఆరోగ్యవంతమైన వాతా వరణం అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వినాయక చవితి పండగ సమీపిస్తున్నందున ముందు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.డివిజన్‌లో అభివృద్ధిని వేగవంతం చేయడానికి అనేక రోడ్ల పనులపై కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు.

అభివృద్ధిలో పారదర్శకత, ప్రజల భాగ స్వామ్యం అనివార్యం అని అన్నారు. "కొంతమంది వ్యక్తుల స్వప్ర యోజనాలకోసం లక్షలాది ప్రజల అభివృద్ధిని ఆపలేం. ప్రజల హక్కుల కోసం ధైర్యంగా ముందుకు వెళ్తాం"అని ఆమె పేర్కొన్నారు

# గ్రీన్ కో కంపెనీ సేవలు అభినందనీయం

**ఎమ్మెల్యే బాలునాయక్**

**విశ్వంభర, చింతపల్లి:** చింతపల్లి మండలం తీదేడు గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. పాఠశాల ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. తీదేడు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన గ్రీన్ కో కంపెనీ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి నిరుపేద కుటుంబాలను ఆదుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, ఎంపిడిఓ సుజాత, డిసిసి జిల్లా నాయకులు వెంకటయ్య గౌడ్, తీదేడు మాజీ సర్పంచ్ కాయితీ జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గుండ్లపల్లి నర్సిరెడ్డి, యాచారం యాది గౌడ్, హరి నాయక్, కొండల్, నల్ల సుధాకర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులు జ్ఞానం, వినయం, మానవ విలువలను ప్రతిబింబించేలా ఆదర్శంగా ఉండాలి



**విశ్వంభర, బషీర్ బాగ్ :** తల్లిదండ్రులు తమ పిల్లలను సమాజ శ్రేయస్సు కోసం పాటుపడేలా తీర్చిదిద్దాలని స్వచ్ఛ భారత్ మిషన్‌కు అంబాసిడర్ గా సేవలందిస్తున్న మేజర్ జనరల్ డా. ఎ.వి.కె.మోహన్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత భావం పెంపొందించడంలో భాగంగా శుక్రవారం ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ (ఓజీఎస్)లో 2025-26 విద్యా సం.నికి 15వ ఇన్వెస్టిచర్ సెర్మనీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మేజర్ మోహన్ మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణతో పాటు వ్యక్తిగత బాధ్యతలు నిర్వర్తించాలని అన్నారు. విద్యార్థులు దేశ సేవను ఏ రూపంలోనైనా చేపట్టాలని, ధైర్యంగా ముందడుగు వేయాలని సూచించారు. ఉపాధ్యాయులు జ్ఞానం, వినయం, మానవ విలువలను ప్రతిబింబించేలా ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఓజీఎస్ డైరెక్టర్ మణికొండ ప్రార్థన మాట్లాడుతూ విద్యార్థుల్లో బోధనా ప్రక్రియ మాత్రమే కాకుండా, మానసిక, భావోద్వేగ, సామాజిక పరిపక్వతను ప్రోత్సహించే విధానాన్ని అవలంబిస్తున్నట్లు చెప్పారు. అనంతరం గురువులను అతిథిలు జనార్దన్ రావు, వంశీధర్ కలిదాసు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ జి.రామాంజుల, జయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పెరిగిన అడ్మిషన్ల సంఖ్య



**విశ్వంభర, మోతెః** మోతె మండలంలోని 2025 26 విద్యా సంవత్సరంలో నూతన అడ్మిషన్లు మొదటి స్థానంలో రాయిపాడు ప్రాథమిక పాఠశాల రెండవ స్థానంలో తుమ్మలపల్లి ప్రాథమిక పాఠశాల నిలిచాయని మండల విద్యాశాఖ అధికారి గోపాల్ రావు గారు తెలిపారు మండల కేంద్రంలో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో మాట్లాడుతూ రావి పహాడ్ ప్రాథమిక పాఠశాలలో 34 నూతన అడ్మిషన్లు మరియు తుమ్మలపల్లి ప్రాథమిక పాఠశాలలో 28 నూతన అడ్మిషన్లు వచ్చాయని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య పరిశీలకులుగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ ప్రత్యేక అధికారి శ్రవణ్ గారు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమాన్ని పకడ్బంధిక నిర్వహించి తల్లిదండ్రులకు ప్రభుత్వ స్కూళ్లపై నమ్మకాన్ని కల్పించిన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బృందాన్ని అభినందించారు.

www.vishvambhara.com తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా...

# ఆర్ ఓ వాటర్ ఫిల్టర్ ప్రారంభం

**విశ్వంభర, డిండి:** మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ గర్ల్స్ గుండ్లపల్లి ప్రాంగణంలో ఎన్ జి ఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ ఓ వాటర్ ఫిల్టర్‌ను శుక్రవారం ప్రారంభించారు ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు కొర్ర రమేష్ నాయక్ ప్రారంభోత్సవ అతిథిగా హాజరయ్యారు ముఖ్య అతిథిగా ఎం ఆర్ ఓ ఆంజనేయులు జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు గుండ్లపల్లి తిరుపతి ఎస్ జి టి బాల్ రాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కొర్ర రమేష్ నాయక్ మాట్లాడుతూ తాగునీటి కాలుష్యం అనేక ఆరోగ్య సమస్యలకు కారణమవుతోంది ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలన్న సంకల్పంతో మేము ఈ ఆర్ ఓ వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేశాం దీనివల్ల విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందించబడుతుంది ఇది నీటిలోని హానికరమైన కలుషితాలను తొలగించడంతోపాటు నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది అలాగే ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలంగా అధిక ఫ్లోరైడ్ ఉన్న నీటిని వినియోగించడం వల్ల ప్రజలు దంత ఫ్లోరాసిస్ అస్థిపంజర ఫ్లోరాసిస్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు దేవరకొండ మునుగోడు నియోజకవర్గాల్లో ఫ్లోరైడ్ ప్రభావం తీవ్రంగా ఉంది చందంపేట మండలంలోని గువ్వలగుట గ్రామంలో కిడ్నీ సంబంధిత వ్యాధులు ఎక్కువగా నమోదవుతున్నాయి. అక్కడి నీటిలో ఫ్లోరైడ్



స్థాయి లీటరుకు 3.75 నుండి 8 పీపీఎం వరకు ఉన్నట్లు గుర్తించబడింది అని తెలిపారు జిల్లా ఫ్లోరైడ్ మానిటరింగ్ కమిటీ డి ఎఫ్ ఎం సి తక్షణ సమీక్ష నిర్వహించి నిర్దిష్ట చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించారు ఎం ఎల్ ఏ ఎల్ ఏ డి ఎస్ / ఎం పి ఎల్ ఏ డి ఎస్ నిధుల ద్వారా నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్‌ను పైపుల ద్వారా గ్రామాలకు అందించాలనే అవసరం ఉన్నదని పేర్కొన్నారు. 2015లో ?6,190 కోట్ల బడ్జెట్‌తో ప్రారంభించిన డిండి ఎత్తిపోతల పథకం ఇప్పటికీ పూర్తి కాలేదని ఇప్పటికే దాదాపు పదేళ్లు గడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే ఈ ప్రాజెక్టును పూర్తి చేసి తాగునీరు సాగునీరు అందించాలనే కోరారు అలాగే అసెంబ్లీ ఎన్నికల సమయంలో దేవరకొండలో ఐ టి డి ఏ ఇంటర్ గ్రేటర్ ట్రైబల్ డెవలప్మెంట్ హైగ్రేన్సీ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే ఇచ్చిన హామీకి ప్రాధాన్యతనిచ్చి వెంటనే అమలు చేయాలన్నారు. ఐ టి డి ఏ వల్ల గిరిజనులకు విద్య ఆరోగ్యం ఉపాధి భద్రత వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయని, ముఖ్యంగా విద్యా ఆరోగ్య రంగాల్లో అభివృద్ధి సాధించడానికి ఇది మద్దతుగా నిలుస్తుందని పేర్కొన్నారు కరాటే కోచ్ నవీన్ నాయక్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కరాటే అనేది కేవలం యుద్ధ కళ మాత్రమే కాదు ఇది ఒక జీవనశైలి ఇది శారీరక శక్తితో పాటు శిస్తాచారం ఏకాగ్రత ఆత్మనియంత్రణ గౌరవం వంటి విలువలను నేర్పిస్తుంది ప్రతి పంచ్ ప్రతి కిక్ వెనుక జీవనపాఠం ఉంటుంది విజయంలో వినయం ఓటమిలో ధైర్యం అవసరం కరాటే ద్వారా భయం కోపం అలసత్వం అహంకారాన్ని జయించవచ్చు ప్రేమతో శిక్షణ ఇస్తూ మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించాలి మేము పతకాలను గెలవడానికి కాకుండా మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించేందుకు శిక్షణ తీసుకోవాలి ఎక్కడ ఉన్నా శాంతిని ఆత్మవిశ్వాసాన్ని ప్రసారం జెర్సీ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శిరీష, హెడ్ కోచ్ పరుశురాం, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ తిరుపతయ్య, లకపతి, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళలే టార్గెట్




గొలుసు దొంగలకు పాల్పడుతున్న అన్న,తమ్ముడు అరెస్ట్

**విశ్వంభర, నల్లగొండ:** ఒంటరిగా వెళ్తున్న మహిళలను టార్గెట్ చేస్తూ వారి మెడలో బంగారు పూస్తేల తాడులను ఎత్తుకెళ్తున్న అన్నా,తమ్ముళ్లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు ఎస్పీ చరత్ చంద్ర పవార్ తెలిపారు.నిందితుల వద్ద 19 లక్షల విలువ గల 8 బంగారు పూస్తేల తాడులు,2 సెల్ ఫోన్లు, దొంగతనం చేయడానికి ఉపయోగించిన 4 మోటారు సైకిళ్ళ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. త్రిపురారం మండలం నీలాయగూడెం కు చెందిన రావిరాల పవన్, రావిరాల రాజు అన్నదమ్ములిద్దరు ఈ నెల 4న గొల్లగూడెం గ్రామానికి చెందిన మారగోని బుచ్చమ్మ తన వ్యవసాయ కులం నుండి నడుచుకుంటూ ఇంటికి వస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనంపై వచ్చి మూడు కులాలు బంగారు పుస్తెలతాడు లాక్కెళ్ళరు. బాధితురాలు చండూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా డి.ఎస్.పి శివరాం రెడ్డి పర్యవేక్షణ లో చండూ రు సీఐ ఆదిరెడ్డి, ఎస్సై వెంకన్న, కనగల్ ఎస్సై విష్ణుమూర్తి లు నాలుగు టీములుగా ఏర్పడి కేసును త్వరీతగతిన ఛేదించారని ఆయన పేర్కొన్నారు. ఈ చైన్ స్నాచింగ్ కేసు దర్యాప్తులో భాగంగా శు క్రవారం చండూరు మండలం త స్కాన్ గూడెం శివారు ప్రాంతం లో వాహనాలు తనిఖీ చేస్తుండగా అన్నదమ్ములు ఇద్దరు అను మానాస్పదంగా వచ్చాడు ఉండడంతో వారిని విచారించగా చెడు వ్యసనాలకు బానిసలై చైన్ దొంగతనాలకు పాల్పడు తున్నారు. ఇదే క్రమంలో గొల్లగూడెం, వాడేపల్లి మండలంలోని కల్లేపల్లి, ఎన్ పహాడ్ మండలంలోని నాజీపురం, లింగాల, దోస పహాడ్, వేములపల్లి మండలం బిర్లపహాడ్, నకిరేకల్ మండలం లోని చందుపట్ల, మర్రూ ర్ గ్రామాలలో నేరస్తులు 4 మోటార్ సైకిల్ ను ఉపయోగించి పుస్తెలతాడులను దొంగిలించి పారిపోయే వారని ఎస్పీ తెలిపారు.ఈ కేసును త్వరితగతిన చేదించిన నల్గొండడి.ఎస్.పి శివరాం రెడ్డి, చండూర్ సి. ఐ కె. అది రెడ్డి, చండూర్ ఎస్ఐ యన్.వెంకన్న, కనగల్ యస్.ఐ పి.విష్ణు మూర్తి,సిబ్బంది ఉపేంద్ర చారి, శ్రీకాంత్,కార్తీక్, హరున్,నగేష్, అనిల్, ఖలీల్, రమేష్, నరేందర్ లను ఎస్పీ అబినందించారు.

# తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా..

**విశ్వంభర, రామన్నపేట:** విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలు, బోధనా రుసుములు విడుదల చేయకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్య దూరమవుతుందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాల నుండి కళాశాల విద్యార్థులకు రావాల్సిన ఉపకార వేతనాలు, బోధనా రుసుములు సకాలంలో రాకపోవడంతో సుమారుగా 8500 కోట్ల రూపాయలు బకాయిలు పడడం జరిగిందని, దీని మూలంగా అనేకమంది




విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని, ప్రైవేటు కళాశాలలో చదువు ముగించుకున్న విద్యార్థులకు టీసీలు, సర్టిఫికెట్లు ఇవ్వకుండా డబ్బుల కోసం వేధింపులకు గురి చేస్తున్నారని, దీని మూలంగా అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాపోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అందాల పోటీలకు వందల కోట్లు ఖర్చు చేయడానికి ఉంటాయి గాని, పేద విద్యార్థులకు చదువుకు పెట్టడానికి ఉండవని ప్రశ్నిం చారు. ఇప్పటి వరకు కనీసం విద్యాశాఖ మంత్రిని నియమిం చలేని ప్రభుత్వం విద్యాశాఖను ఏం బాగు చేస్తుందని ప్రశ్నిం చారు. వెంటనే పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలు, బోధన రుసుములు విడుదల చేయకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు తెగుళ్ల శ్రీనివాస్, సాయి కుమార్, కొండగడప వందన, కొండగడప చరణ్, శివ, నవదీప్, విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



**విశ్వంభర, పరిగి:** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయుటకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా పరిగి పట్టణంలో డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తెలంగాణ పిసిసి ఉపాధ్యక్షులు బొంతు రామ్మోహన్ ఆధ్వర్యంలో లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోటోలకు బీసీ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించడం జరిగిందని దానికి అనుగుణంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ క్యాబినెట్ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్డినెన్స్ ద్వారా 42% రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాలూ కృష్ణ, బీసీ సంఘం నాయకులు హనుమంతు ముదిరాజ్, బ్లాక్ వన్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధాంతి పార్థసారథి, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, వైస్ చైర్మన్ అయుబ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ, మాజీ ఎంపీపీ సత్య హరిచంద్ర, బీసీ సంఘం నాయకులు కుడుముల వెంకటేష్, చిన్న నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

**విశ్వంభర, అనంతగిరి:** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్ అన్నారు శుక్రవారం మండల కేంద్రం లో తెలంగాణ సాంస్కృతిక సారథి ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన ఇందిర మహిళ శక్తి సంబరాల లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ ను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం గా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిర మహిళ శక్తి పేరుతో కృషి చేస్తున్నదని ప్రతి ఒక్క మహిళ కు అవకాశం కల్పించడం జరుగుతుందని చెప్పారు కోటేశ్వరులుగా తీర్చి దిద్దడం జరుగుతుందని తెలిపారు ప్రతి గ్రూప్ లో సభ్యులు తప్పకుండా ఇన్సూరెన్స్ చేసుకోవడం తో కుటుంబం లో పెద్ద దిక్కును కోల్పోయినప్పుడు బీమా తో ధైర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపియం రామ లక్ష్మీ,తెలంగాణ సాంస్కృతి సారధి జిల్లా టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్, మాగి శంకర్, పల్లెల రాము, గడ్డం ఉదయ్, గంట భిక్షపతి, పాక ఉపేందర్, కుందమల్ల నాగలక్ష్మి, గజ్జి.మంజుల, సిరి పంగిరాధ, మల్లమ్మ, ఏపియం పి లక్ష్మీ,సిసి లక్ష్మీ, యేసయ్య, వివికె శ్రీను, రాధ, తదితరులు పాల్గొన్నారు.



# వాగ్దేవి స్టూడెంట్స్ ఇనుగుర్తి జిపి సందర్శన



**విశ్వంభర,ఇనుగుర్తి:** మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని వాగ్దేవి స్కూల్ విద్యార్థులు పాఠ్యాంశ సందర్భం పురస్కరించుకొని క్షేత్రస్థాయిలో శు క్రవారం ఇనుగుర్తి గ్రామపంచాయతీని సందర్శించారు. జిపి విధులు,నిధులు, గ్రామ జనాభా, ఓటర్లు,పంచాయతీ వ్యవస్థ ఎప్పుడు మొదలైంది ,మొదటి సర్పంచి ఎవరు,గ్రామసభలు నిర్వహిణ, అందిస్తున్న సేవలపై కార్యదర్శి లక్ష్మీకాంత్ ను స్టూడెంట్స్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య గారు మాట్లాడుతూ.. విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించడానికి క్షేత్ర సందర్శనలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో టీచర్స్ రజిని,షాహిన కొన్నారు.

# దుస్తులు, నోటు పుస్తకాల పంపిణీ

**విశ్వంభర మహబూబాబాద్:** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణాపూర్ తండా (ఏటిగడ్డ తండా) విద్యార్థులకు స్థానిక రాజ్యలక్ష్మి డ్రెస్సెస్ రవి,మైస శ్రీనివాస్, తోడిటి వెంకన్న గార్ల సహకారంతో




దుస్తులు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర సామాగ్రి అందించారు.ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు మాట్లాడుతూ ఏటిగడ్డ తండా పాఠశాలలో ఉపాధ్యాయురాలు మాధవి, చెన్నై ప్రాంతం నుంచి వలస వచ్చిన విద్యార్థులను బడిలో చేర్పించి చదువు చెబుతున్నారని, వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. నిరుపేదలైన వారికి కొంత చేయూతని ఇవ్వాలనే ఉద్దేశంతో చదువుకోడానికి అవసరమైన కొన్ని వస్తువులు అందజేశామన్నారు. తండావాసులు ఇక్కడ బడిని బ్రతికించుకోవడానికి కృషి చేయాలని, వారి పిల్లల్ని పాఠశాలలో చేర్పించాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులకు దుస్తులు, నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారుఈ కార్యక్రమంలో స్థానిక మాజీ వార్డ్ కౌన్సిలర్ లక్ష్మీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి సిఆర్పి అరుణ, "గుడ్ ఫ్రెండ్" వాకర్స్ దేవ్ సింగ్, రాంబాబు, కిషన్, జానీ, ఎస్ఎఫ్ఐ నాయకులు సింహాద్రి, అంగన్వాడి టీచర్, ఆయా, తండావాసులు పాల్గొన్నారు.

# పింఛన్ దారులను, వికలాంగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..



**విశ్వంభర, రామన్నపేట:** పింఛన్ దారులను, వికలాంగులను అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని రామన్నపేట మండల బీ.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోషబోయిన మల్లేశం అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన మొదటి నెల డిసెంబర్ నుంచే అన్ని రకాల ఆసరా పింఛన్ దారులకు 2016 నుండి 4000 వేలు పెంచుతామని దివ్యాంగులకు ఇచ్చే 4016 పింఛను 6000 కు పెంచుతామని ఒక కుటుంబంలో వృద్ధాప్య పింఛను ఒక్కరికే కాకుండా భార్యాభర్తలకు ఇద్దరికీ ఇస్తామని, అలాగే వివిధ రకాల వ్యాధిగ్రస్తులు అందరికీ పింఛన్లు ఇస్తామని మాయ మాటలు చెప్పి అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్నా, ఇప్పటివరకు పింఛను పెంచింది లేదని, కొత్త పెన్షన్లు మంజూరు చేసింది లేదని, భర్తలు చనిపోయిన మహిళలు నెలలకొద్దీ వితంతు పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారని, అలాగే అన్ని రకాల పింఛన్ దారులకు తక్షణమే కొత్త పింఛన్లు మంజూరు చేసి పింఛన్దారులకు ఎన్నికల సమయంలో ఏ హామీలు అయితే ఇచ్చిందో అవన్నీ నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

# అనంత లక్ష్మి కి డాక్టరేట్

**విశ్వంభర, అంబర్ పేట్:** జె.ఎన్.పి.పీ. అనంత లక్ష్మికి వాణిజ్య శాస్త్రంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ నీ పొందారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ లోని కుప్పం లో గల ద్రావిడియన్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందడం ఎంతో సంతోషాన్ని ,ఆనం దాన్ని ఇచ్చిందన్నారు. "ఏ స్టడీ ఆన్ ద ఫర్ఫామెన్స్ ఆఫ్ హైర్ పర్చేస్ అండ్ లీజింగ్ కంపెనీస్ ఇన్ ఇండియా" అనే అంశంపై పరిశోధన చేసి డా. మార్టినా రాణి మార్గదర్శ కత్వంలో విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాదులోని సెయింట్ జోసెఫ్స్ డిగ్రీ, పిజి కళాశాల కామర్స్ విభాగంలో అదనపు విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పరీక్షకుల ధృవీకరణకు లోనైన అనంతరం 2020 నుండి డాక్టరేట్ హక్కును పొందానని,2025 లో యూనివర్సిటీ అధికారికంగా పిహెచ్.డి పట్టాను మంజూరు చేసింది అని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, స్నేహితులు, తోటి ఉద్యోగిన ఉద్యోగులు డా. జె.ఎన్.పి.పీ. అనంత లక్ష్మి కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఆమె భవిష్యత్తు పరిశోధనా ప్రయాణం మరింత విజయవంతం కావాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.



# శాకాంబరీగా వాసవి కన్యకా పరమేశ్వరి మాత



**విశ్వంభర, ఎల్బీనగర్:** ఆర్కెపురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీలోని వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో శాకాంబరీ మహోత్సవాలలో భాగంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారిని పండ్లు, కూరగాయలతో శాకాంబరీ మాతగా అలంకరించిన అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి. ఈ సందర్భంగా అమ్మవారి అలంకరణకు కూరగాయలను అందించిన చిలుక మధుర ఉపేందర్ రెడ్డి లను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

# అనంతగిరి మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షునిగా కోటయ్య

### ప్రధాన కార్యదర్శిగా అనంతగిరి డీలర్ శ్రీనివాసు





**విశ్వంభర, కోదాడః** అనంతగిరి మండలంలో గౌరవ అధ్యక్షులు డీలర్ అంతయ్య ఆధ్వర్యంలో రేషన్ డీలర్ల సంఘం ఎన్నిక నిర్వహించారు. అమీనాబాద్ గ్రామ రేషన్ డీలర్ కోటయ్యని మండల డీలర్ల సంఘం అధ్యక్షుడిగా శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ప్రధాన కార్యదర్శిగా అనంతగిరి డీలర్ శ్రీనివాసును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్క డీలర్లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. మండలంలో డీలర్ల సమస్యలపై నిరంతరం పోరాడుతామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి




**విశ్వంభర, కోదాడః** ప్రభుత్వం నిబంధనలను లెక్కచేయకుండా బుక్స్ యూనిఫామ్ పై ప్రైవేటు యాజమాన్యం అధికంగా డబ్బులు దండుకుంటుందని దానిని అరికట్టాలని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే మురళి కృష్ణ స్థానిక ఎంఈఓ సలీం షరీఫ్ కి వినతి పత్రం శనివారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టం వచ్చిన రీతిగా చదువు పేరుతో పిల్లలు తల్లిదండ్రులను పిండి పిప్పి చేస్తున్నారని అలాంటి పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కి వినతిపత్రం అందించడం జరిగిందని అన్నారు.

# నివాళులు అర్పించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



**విశ్వంభర, నాగారంః** నాగారం మండలం నాగారం బంగ్లా గ్రామానికి చెందిన జినుగ సంజీవ రెడ్డి (రిటైర్డ్ హెడ్మాస్టర్) నిన్న రాత్రి మృతి చెందారు . మాజీ మంత్రి వర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండగాని అంబయ్య బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కళ్లెట్లపల్లి ఉప్పలయ్య బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు దోమల బాలమల్లు కూరం వెంకన్న కొనిరెడ్డి వేణు ఈదుల కిరణ్ చిప్పలపల్లి చిరంజీవి కన్నెబోయిన మల్లేష్ ఈరేటి అంజి కన్నెబోయిన మహేష్ బుర్రి సురేష్ ఆవుల బాను శ్రీను గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం




**విశ్వంభర, ఎల్బీనగర్ః** తెలంగాణ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు ఆమోదం చేసిన సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్ర పటాలకు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచెన్న గారి లక్ష్మారెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకులు, టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ల పిలుపుమేరకు పాలాభిషేక కార్యక్రమం నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పున్నా గణేష్ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు అవసరమైన ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలగవద్దు

### కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్



**విశ్వంభర, హైదరాబాద్ః** ఈనెల 20వ తారీకున ఆషాడ మాస బోనాల వేడుకలు జరగనున్నవి. ఈ సందర్భంగా అంబర్పేట నియోజ కవర్గం లో వివిధ ప్రాంతాలలో అధ్వానంగా ఉన్న రోడ్ల ను జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ప్యాచ్ వర్క్ పనుల ను కొన సాగిస్తున్నారు.ఈ సందర్భంగా గోల్నాక డివిజన్ లో బోనాలతో వచ్చే ఆలయాల పరిసరాలు ఆయా మార్గాల రోడ్ల మరమ్మత్తులను త్వరగా పూర్తి చేయాలని గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ అన్నారు. డివిజన్ లోని నెహ్రూ నగర్, ఆక్వా హెూ టల్ తదితర ప్రాంతాల్లో జిహెచ్ఎంసి సిబ్బంది చేపట్టిన రోడ్ ప్యాచ్ వర్క్ పనులను ఆమె పరిశీలించారు. బోనాల జాతర సందర్భంగా దేవాలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# రుద్రారం ఘటన అత్యంత దురదృష్టకరం

### అతి త్వరలో విగ్రహాల పున ప్రతిష్టాపన



**విశ్వంభర, పటాన్‌చెరుః** సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు మండలం రుద్రారం గ్రామ పరిధిలో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం సాయంత్రం చోటు చేసుకున్న ఘటన అత్యంత దురదృష్టకరమని.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో చర్చించి అతి త్వరలో విగ్రహాల పున ప్రతిష్టాపనతో పాటు, సీసీ కెమెరాలు, బలిపీఠం, ఆలయం చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ఉదయం గ్రామ పుర ప్రముఖులు, పోలీసు అధికారులతో కలిసి ఆలయాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ సందర్శించారు. ఆలయ పరిసరాలను పరిశీలించి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురువారం సాయంత్రం మతిస్థిమితం లేని వ్యక్తి ఈ ఘటనకు పాల్పడినట్లు విచారణలో తెలిసిందని తెలిపారు. ఘటన జరిగిన వెంటనే గ్రామ పెద్దలతో పాటు. పోలీసులు అధికారులతో చర్చించి అవాంఛనీయ ఘటన జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సమయ మనంతో వ్యవహరించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పరమత సహనానికి పటాన్చెరు నియోజకవర్గం ప్రతీక అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి,రుద్రారం పీఏసీఎస్ అధ్యక్షులు పాండు,మాజీ ఎంపీటీసీలు రాజు,హరి ప్రసాద్‌రెడ్డి, నాగరాజు,శ్రీనివాస్,గ్రామపురప్రముఖులు పాల్గొన్నారు

# ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజులు పెంచకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



**విశ్వంభర, హైదరాబాద్ః** సిబిఐటి,ఎంజిఐటి కళాశాలల ఫీజు పెంపుకు కోర్ట్ అనుమతిపై ప్రభుత్వం కౌంటర్ వేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే అశోక్ రెడ్డి అన్నాడు. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజుల పెంచాలని యాజమాన్యాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఫీజులు పెంచకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందని, అనేక సంవత్సరాలు నుండి ఫీజులు భారీగా పెంచుకుంటున్నారు. బి కేటగిరీ సీట్లను డోనేషన్ల పేరుతో భారీగా వసూళ్లు చేస్తున్నారు. సీట్లను బ్లాక్ చేస్తున్నారు. ఫ్యాకల్టీ కోసం ,వసతుల కోసం ఖర్చులు చేస్తున్నామని ప్రకటిస్తూ ఖర్చులు పెంచుతున్నారు. ఈ ఫీజులను పెంచకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది.ఫీజుల విషయంలో ద్వంద్వ వైఖరిని అవలంభించకుండా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలి .రాష్ట్ర వైద్యులు బృందం పాత్రపై విచారణ జరిపించాలి.. .జాతీయ వైద్య కమీషన్ (ఎన్.ఎం.సి) అధికారులను ఆసరా చేసుకుని కాళోజీ హెల్త్ యూనివర్శిటీ రిజెక్ట్ చేసిన 4 ప్రైవేటు మెడికల్ కళాశాలలకు అనుమతులు సంబంధించిన అంశంపై సిబిఐ విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. రాష్ట్ర వైద్యాధికారులు అధ్వాన స్థితిలో ఉన్న ప్రైవేటు కళాశాలలకు అడ్మిషన్ల కోసం అనుమతులు ఇచ్చారు. తూతూ మంత్రంగా తనిఖీలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.రాష్ట్ర హెల్త్ యూనివర్శిటీ తనిఖీలు చేసి కనీస సౌకర్యా లు లేవని నోటీసులు ఇస్తే కనీసం విద్యార్థులు లేని, రోగులు, ఫ్యాకల్టీ లేని రాజరాజేశ్వరిమెడికల్ కళాశాల, నోవా ఇన్సిస్టూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాల, సి.ఎం.ఆర్.మెడికల్ కళాశాలలపై. చర్యలు తీసుకోని. వారి గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. లేకపోతే ఆయా కళాశాలలు ఎదుట ఆందోళనలు చేస్తామని ప్రకటనలో తెలిపాడు.

# కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉంది



**విశ్వంభర, మహబూబాబాద్ః** జిల్లా కేంద్రంలో నీ అమరవీరుల స్థూపం వద్ద పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సమావేశంలో మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు పెద్దపీట వేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లేషన్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ అమలు చేస్తానని చెప్పిన మాట ప్రకారం గురువారం మంత్రి మండలి క్యాబినెట్లో ఆమోదం తెలిపి గవర్నర్‌కు పంపడం జరిగింది. ఎన్నికల ఇచ్చిన మాట తూచ తప్పకుండా ఎన్నికల్లో పెట్టిన మేనిఫెస్టో అన్ని కూడా అమలుపరుస్తూ, సంక్షేమ పథకాలు మహిళలకు ఉచిత బస్సౌర్జీలు, 200 యూనిట్లు కరెంటు అదే కాకుండా పేద ప్రజలకు తినే అన్నంలో రుచికరంగా ఉండాలని కూడా సన్న బియ్యం, విద్యార్థులకు పెద్దపీటా వేస్తూ కాస్మోడిక్ చార్జీలు మేస్చార్జీ కూడా పెంచిన చరిత్ర కూడా ప్రజల కాంగ్రెస్ ప్రభుత్వానిదే ఈరోజు రాష్ట్ర పేద ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇటువంటి ప్రభుత్వం పట్ల స్థానికంగా ఉన్నటువంటి బిఆర్ఎస్ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రస్తుతం లికాంగ్రెస్ పార్టీ మంత్రివర్యులు సీతక్క ని పదేపదే విమర్శించడం మానుకోవాలని అన్నారు . కిందిస్థాయి నుంచి వచ్చి ఒక రాష్ట్రానికి మంత్రిగా పనిచేస్తున్నారు అంటే ప్రజల ఆశీర్వదించబట్టే, నేడు సీతక్క మంత్రిగా సుపరిపాలన చేస్తున్నారని మాట్లాడారు . గత బి ఆర్ యెస్ ప్రభుత్వంలో జరిగినటువంటి తప్పులు చెప్పుకుంటూ పోతే రాయడానికి పెన్ను సరిపోదు, చెప్పటానికి నోరు సరిపోదు.నేడు మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి బాటలో ముందుకు దూసుకు పోకుంది చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం . నరేందర్ రెడ్డి మహబూబాద్ జిల్లాలో ఉన్నటువంటి నియోజకవర్గాల అభివృద్ధికి కొన్ని వందల కోట్ల లితీసుకొచ్చారని మొన్న మొన్ననే చూసాం కేసముద్రం పట్టణ కేంద్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు వివిధ మంత్రుల చేత శంకుస్థాపన లు చేశారు . ఇలా మహబూబాబాద్ జిల్లా కేంద్రాన్ని అన్ని రకాల అభివృద్ధి బాటలో తీసుకుపోతున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం పైన బీఆర్ఎస్ నాయకులు బురద జల్లడం మానుకోవాలని మాట్లాడడం జరిగింది.ఈ మీడియా సమావేశంలో ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు బానోతు ప్రసాద్ నాయక్ , ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షులు మాందాటి శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు చిరంజీవి , కాంగ్రెస్ పార్టీ టౌను ఉపాధ్యక్షులు బట్టు దేవ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మహిళా పట్టణ అధ్యక్షురాలు అనంతుల రాజమ్మ , కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి సరస్వతి, తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు శివ, లారీ అసోసియేషన్ నాయకులు అశోక్ రెడ్డి, కళ్యాణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీమ్, మియా , తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు ఘటనపై చర్యలు తీసుకోవాలి

- మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియో రూ.కోటి ఇవ్వాలి
- డ్రగ్స్ లాగే కల్తీ కల్లు పై ఉక్కు పాదం మోపాలి
- పట్నం రాష్ట్ర నాయకులు డిజి.నర్సింహ రావు




**విశ్వంభర, హైదరాబాద్ః** కల్తీ కల్లు ఘటనపై చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర నాయకులు డిజి.నర్సింహ రావు డిమాండ్ చేశారు. పార్టీ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో నాంపల్లిలోని రాష్ట్రా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిజి.నర్సింహ రావు మాట్లాడుతూ కూకట్పల్లిలో కల్తీ కల్లు ప్రమాద ఘటనలో ఇప్పటివరకు 8 మంది చనిపోయినట్టు 42 మంది చికిత్స పొందుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. అందులో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన చాలా తీవ్రమైనది. కల్లు కాంపౌండ్ల యాజమాన్యాలు కొందరు లాభాపేక్షతో రసాయనాలతో కృత్రిమంగా కల్లును తయారుచేసి ప్రజలను ఆర్థికంగానూ, అనారోగ్య పరంగాను తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నారు. ఈ ఘటన అందుకు ఒక ఉదాహరణ. పేద ప్రజల మరణాలకు కారణమైన యాజమాన్యాలపై హత్యా నేరం కింద కఠినంగా శిక్షించాలి. ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారులు కల్లు కాంపౌండ్లపై తనిఖీలు చేసినట్లయితే ఈ ఘటన జరిగి ఉండేది కాదు. అందుకని సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కల్లు కాంపౌండ్ల పై నిరంతరం తనిఖీలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుచున్నాము. మరణించిన కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కోరుచున్నాం.సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ...మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియ రూ.కోటి చెల్లించాలి.డ్రగ్స్ లాగే కల్తీ కల్లు పై ఉక్కుపాదం మోపాలి.అన్ని కళ్ళు కంపాండ్స్ లో తనిఖీలు చేపట్టాలి.బాధితులకు నాణ్యత వైద్యం అందించాలి. కూకట్ పల్లి లో ఈ ఘటనపై విచారణ చేయాలి. జిల్లాలో కల్తీ మద్యంపై అధికారు అప్రమత్తంగా ఉండాలి.అనంతరం రాష్ట్రా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీకమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో డీవై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఏ. వెంకటేష్, కోట రమేష్, ఎన్పిఆర్డీ రాష్ట్రా అధ్యక్షుడు వెంకట్, సిపిఐ(ఎం) మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర అశోక్, జి.శ్రీనివాసులు, రాజశేఖర్, మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్, ఎన్.శ్రీనివాస్, లింగస్వామి, కల్లుగీత కార్మిక సంగం జిల్లా నాయకులు వెంకట నర్సయ్య, మహిళ సంగం నాయకులు మంగ, విజయ, డి వై ఎఫ్ ఐ నగర కార్యదర్శి జావిద్, సీపీఐ(ఎం) నాయకులు గణేష్, నర్సింగ్ రావు, లక్ష్మీ, వెంకటేష్, శ్రీనివాస్, సంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు



**విశ్వంభర,రాప్తాడుః** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు, మండల ఇంచార్జ్ ధర్మవరపు మురళి సూచన మేరకు రాప్తాడు పంచాయతీలోని గంగలకుంట గ్రామంలో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా టిడిపి ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది .ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాయ లేదా అని ఇంటింటికి వెళ్లి కనుక్కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ,రాష్ట్ర కురవ సాధికారిక సమితి అధ్యక్షులు గంగలకుంట రమణ, రాప్తాడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కీష్ట , డిలర్ గంగాధర, బుడగ పోతలయ్య, చిట్ర ప్రసాద్, దండు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ



**విశ్వంభర, పరిగిః** పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం పై మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ.. ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలని ప్లాస్టిక్ ఉపయోగించవద్దని పేపర్ బ్యాగ్స్ ను ఉపయోగించాలని సూచించారు. పర్యావరణాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని క్లాత్ తో గాని జనపనారతో చేసిన బ్యాగులు వాడాలని పేర్కొన్నారు. పచ్చదనాన్ని పెంపొందించి ప్లాస్టిక్ వాడకండి నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సానిటర్ ఇన్స్పెక్టర్ దశరథం, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

www.vishvambhara.com తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా...

# అవయవ దాతల అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలి



**విశ్వంభర, ఎల్బీనగర్:** అవయవ దాతలు అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ రాష్ట్రం శరీర అవయవ దానం సంఘం గౌరవాధ్యక్షులు రామచంద్రరావు, తెలంగాణ శరీర అవయవ దానము సంఘ వైస్ ప్రెసిడెంట్ పిట్టల అంజయ్య లు అన్నారు. శుక్రవారం శరీర అవయ దానం గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరుచు ఆర్కే పురం కార్పొరేటర్ రాధా దీరజ్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, కర్ణాటక రాష్ట్రాలలో అక్కడి ప్రభుత్వాల మాదిరిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అవయవ దాతల అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించడానికి ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు.

అవయవ దానం చేసిన వారికి ప్రభుత్వము ప్రోత్సహించాలని కోరారు. బ్రెయిన్, స్టీమ్ డెత్ అయినప్పుడు ఆ వ్యక్తి అవయవాలు దానం చేసిన ఆ కుటుంబానికి ఉద్యోగం , ఉపాధి కల్పించాలని అన్నారు. జాతీయ పర్వదినాల రోజున అవయవ దానం చేసిన కుటుంబాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మానించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఆర్కే పురం మహిళ అధ్యక్షురాలు కుసుమ,బిజెపి నాయకులురామకృష్ణ పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**విశ్వంభర, షాబాద్:** షాబాద్ మండల పరిధిలోని పెదవేడు గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు పెదవేడు గ్రామ మాజీ సర్పంచ్ గౌండ్ల శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 2023 సాధారణ ఎన్నికలలో బీసీలకు స్థానిక ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆర్డినెన్స్ తెచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం బీసీలను ఓట్ల కోసం వాడుకున్నారే తప్ప వాళ్ల అభ్యున్నతి కోసం పాటు పడలేదన్నారు . కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ బడుగు బలహీనవర్గాల పార్టీ అని సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా రేవంతన్న సర్కార్ మంచి మంచి కార్యక్రమాలు చేపడుతుందని ఆయనకి ఇక తిరుగు లేదన్నారు బి ఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కావడం పక్కా అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దామర్లపల్లి మాజీ సర్పంచ్ బోకుల లింగం, తదితరులు పాల్గొన్నారు.

# దాసరాజు శ్రీనివాస్ ను అభినందించిన లింగంగౌడ్

**విశ్వంభర ,మిర్యాలగూడ:** మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం కానుగ కుంట చెరువు 16 ఎకరాలు ఆక్రమణకు గురికాగా దాసరాజు శ్రీనివాస్మూడు సంవత్సరాలు పోరాటం చేసి ఆక్రమణకు గురైన చెరువును కాపాడిన దాసరాజు శ్రీనివాస్ ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగం గౌడ్ శాలువా కప్పి అభినందించడం జరిగింది. అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ...యువత పట్టుదలతో కృషి చేస్తే సాధించలేనిది ఏమీ లేదని మరోసారి దాసరాజు శ్రీనివాస్ నిరూపించాడని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. వందలాది మంది రైతుల పంట సాగుకు అనుకూలంగా ఉన్న మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం కానుగ కుంట చెరువు 16 ఎకరాలు ఆక్రమణకు గురికాగా అదే గ్రామానికి చెందినటువంటి శ్రీనివాస్ మూడు సంవత్సరాలుగా 2022 నుంచి దశలవారీగా నిర్విరామంగా తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తూనే ఆ తర్వాత లోకాయుక్తకు సమగ్ర వివరాలతో ఫిర్యాదు చేయడంతో చివరకు నీటిపారుదల శాఖ అధికారులు సర్వే చేయగా అది ఆక్రమణ అని తేలడం జరిగిందన్నారు. యువత అన్యాయాన్ని,అక్రమాలను ప్రశ్నించడంలో ముందుండాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సామాజిక సేవ చేయాలని యువతకు లింగంగౌడ్ పిలుపునిచ్చారు.



# అంబర్పేటలో 13 కోట్లతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే కాలేరు

**విశ్వంభర, హైదరాబాద్:** అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. శుక్రవారం కాచిగూడ డివిజన్ పరిధిలోని పరవరిష్ బాగ్ శాంతి నికేతన్ స్కూల్ వీధిలో 29 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ , కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ లు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ త్వరలో అంబర్పేట నియోజకవర్గం లో 13 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మానం, సివరేజ్ లైన్ , వాటర్ లైన్ పనులను ప్రారంభించనున్నట్లు



తెలిపాడు. అనంతరం, ఆయన స్థానిక సమస్యలపై అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించి, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వేగంగా పరిష్కరించేందుకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రశాంత్, జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ కృష్ణ, వర్కింగ్ ఇన్స్పెక్టర్ రమేష్, పలువురు బారాస , బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డి కృషితో రూ.3.5కోట్ల నిధులు మంజూరు

**విశ్వంభర,నెల్లికుదురు:** సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారు ఈ ప్రాంత రాజకీయ దిగ్గజం వేం నరేందర్ రెడ్డి కృషితో నెల్లికుదురు నూతన గెస్ట్ హౌస్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాల కు రూ.3 కోట్ల50లక్షలు నిధులు మంజూరయినట్లు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు ఎదెల్ల యాదవ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ లు అన్నారు. మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తల తో కలిసి విశ్రాంతి భవనంలో శుక్రవారం ప్రెస్ మీట్ లో మాట్లాడారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ మేరకు వేం దృష్టికి పలుమార్లు గెస్ట్ హౌస్ సమస్య తీసుకు వెళ్లామన్నారు.దీంతో ఆయన కేసముద్రంతోపాటు ,నెల్లికుదురు విశ్రాంతి భవనాలకు నిధులు విడుదల చేయించారన్నారు. స్థానిక



పిహెచ్సిని 30 పడకల అభివృద్ధి కోసం, డయాలసిస్ కేంద్రం ఏర్పాటు,రంగనాయక స్వామి ఆలయ అభివృద్ధిపై సైతం వేం దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించారన్నారు. ఇప్పటికే టీటీడీ ద్వారా అధికారుల టీం రంగనాయక స్వామి ఆలయానికి వచ్చి సర్వే నిర్వహించారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ,మండల ప్రజలు,గుంశీలు,తాత్కాలిక దుకాణదారుల తరఫున వేం నరేందర్ రెడ్డి కి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, ఎంపీ బలరాం నాయక్ కు, ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ కు కృతజ్ఞతలు ప్రకటించారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ కోసం ఆర్డినెన్స్ జారీ చేయాలని నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం,మంత్రివర్గానికి ప్రభాకర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు,వలబోజు వెంకటేశ్వర్లు,యాకి రెడ్డి వెంకటరెడ్డి,పల్లె యాకయ్య,టైలర్ యాకయ్య,ఇసంపెల్లి వెంకటేష్,కిషన్ నాయక్,కిషన్ రావు,బిక్షం,కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కేబినెట్ ఆమోదంపట్ల రామన్నపేటలో సంబురాలు

**విశ్వంభర, రామన్నపేట:** తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ సమావేశంలో నిర్ణయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ, యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ టౌన్ నాయకులు, కార్యకర్తలు, బీసీ నాయకులు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాజిక న్యాయంతోనే అభివృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల సాధన కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని, ఎన్నికల ప్రణాళికలో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ తెరపైకి తీసుకువచ్చారని,సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర శాసన సభలో తీర్మానం చేసి ఆమోదించడంతో పాటు శాసన మండలి లో



ఆమోదం చేసి కేంద్రానికి పంపినారని, బలహీన వర్గాల ప్రజలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి నివేదించారని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు 9వ షెడ్యూల్ లో చేర్చాల్సిన బాధ్యత కేంద్రంపై ఉండగా, చలనం లేదు. ఏ బిల్లుపై అయినా మూడు నెలల్లోపు నిర్ణయం చెప్పాలనీ సుప్రీమ్ కోర్టు తీర్పు చెప్పినా, నేటికి కేంద్ర ప్రభుత్వం తన వైఖరి ప్రకటించ లేదన్నారు. చట్టపరంగా బలహీన వర్గాల జనాభా పరంగా హక్కులు కల్పించేలా కృషి చేయాలని, బీసీ రిజర్వేషన్ పెంపుపై భారత సమాజం హర్షం వ్యక్తం చేస్తుందని, రాహుల్ గాంధీ ఆలోచన విధానం బలహీన వర్గాల ప్రజలకు హక్కులు కల్పించ బడాలని, ఎన్ని కుట్రలు చేసినా రిజర్వేషన్ అమలు ఆగేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, గోదాస్ పృద్విరాజ్, వనం చంద్రశేఖర్, మహమ్మద్ రెహాన్, జిల్లా వెంకటేశం, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు

**విశ్వంభర, షాద్ నగర్:** శుక్రవారం మధ్యాహ్నం షాద్నగర్ మున్సిపల్ ఆఫీసులో షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ వి.సునీత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరమునకు, ముఖ్యఅతిథిగా షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి మునిసిపల్ లో పనిచేస్తున్న ఆర్పి లకు మరియు మున్సిపల్ సిబ్బందికి బ్రెస్ట్ క్యాన్సర్ పైన ఆరోగ్య అవగాహన కల్పించారు. స్త్రీలలో బ్రెస్ట్ క్యాన్సరు మొదటి స్టేజ్ లోనే ఎలా గుర్తుపట్టాలో, సెల్ఫ్ టెస్ట్ ఎలా చేసుకోవాలో, తదుపరి బ్రెస్ట్ స్కానింగ్ గురించి, వారు తీసుకునే పోషక హారముపై అవగాహన కల్పించారు. ఆరోగ్య శిబిరమునకు హాజరైన మున్సిపల్ ఆర్పి లకు మరియు సిబ్బందికి మొత్తం 26 మందికి బీపీ మరియు సుగరు పరీక్షలు నిర్వహించారు. ఇందులో 18 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.18 మందిలో ముగ్గురికి కాంట్రాక్ట్ ఉంది అని గుర్తించారు.మిగతా వారందరికీ వారి యొక్క ప్రాబ్లమ్స్ కు సంబంధించిన మందులు అందజేశారు అని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చించోడు వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, ఎంఎల్ హెచ్పి వైద్య అధికారులు డాక్టర్ కార్తీక్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ సంధ్య,డాక్టర్ ప్రవీణ, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, అప్తాల్ మీక్ ఆఫీసర్ రమేష్, మునిసిపల్ ఆఫీస్ సాయికుమార్, రెహమాన్ , శివ, యాదమ్మ, హెల్త్ సూపర్వైజర్ చంద్రకళ, మునిసిపల్ ఆర్పీలు మరియు మున్సిపల్ సిబ్బంది, ఏఎన్ఎంలు ఇస్తేర్ రాని, విజయలక్ష్మి మరియు ఏ సెంటర్ ఆశాలు పాల్గొన్నారు.




# 200 నిరుపేదలకు అన్నదానం




**విశ్వంభర, నార్కెట్పల్లి:** వ్యాపారవేత్త రావుల శ్రీను రజిత కుమారుడు రావుల భగవత్ పుట్టినరోజున 200 మందికి నిరుపేదలకు నిస్సహాయులకు, బిక్షాటన చేసే వారికీ అంగడి రోజున 200మందికి అన్నదానం చేశారు. మనం స్వచ్ఛంద సంస్థ ఆశయాలు గొప్ప నిబద్ధత కల్గిన్నవి అని నమ్మి 5 నెలల క్రితమే ఈ సంస్థ కు 20కింటాల బియ్యం దానం చేయడం జరిగింది.

# మహిళల భద్రత మా బాధ్యత: ధర్పల్లి ఎస్ఐ కళ్యాణి

**విశ్వంభర, నిజామాబాద్:** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు ధర్పల్లి ఎస్సై కళ్యాణి షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. విద్యార్థులకు మత్తు పదార్థాలపై దూరంగా ఉండాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మహిళల భద్రతపై మరియు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. మహిళలను వేధిస్తే కఠిన శిక్షలు అమలవుతున్నాయని విద్యార్థులకు వివరించారు. వాహనాలు మైనర్ బాలికలు,బాలురు మైనర్ వ్యక్తులు వాహనాలు నడిపితే వారిని కఠినంగా శికషిస్తామని హెచ్చరించారు. మీ గ్రామాల్లో మీ పరిసర ప్రాంతాల్లో అనుమానితులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇయ్యాలని తెలిపారు. ధర్పల్లి ఎస్సై 8712659856 నంబర్ కి గానీ 100 నంబర్ కాల్ చేయాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అమలు చేస్తూ మహిళ ఎస్సై కళ్యాణి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సుధాకర్,నాంజి,మోహన్ రెడ్డి, సంతోష్ మరియు షీ టీం సిబ్బంది శ్రీకాంత్, రేఖారాణి,హరితారాణి,నాగరాజ్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**విశ్వంభర, శేరిలింగంపల్లి:** శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరకపూడి గాంధీ శుక్రవారం 50 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ 21 లక్ష ఒక వెయ్యి రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంజులరఘునాథ్ రెడ్డి, పోతుల రాజేందర్, నైనేని చంద్రకాంత్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుస్తకాలు, లంచ్ ప్లేట్లు పంపిణీ

**విశ్వంభర, మేడిపల్లి:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలోని హరిజనవాడ లో ప్రాథమిక పాఠశాల లో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పెన్నులు మరియు అంగన్వాడి పిల్లలకు లంచ్ ప్లేట్లను పంపిణీ చేసిన బిజెపి కిషన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుర కంటి నారాయణరెడ్డి ఎస్ ఎన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు తెలంగాణ అభివృద్ధి బండి సంజయ్ అన్న పుట్టినరోజు సందర్భంగా చిన్న పిల్లలకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం ఆనందంగా ఉందని ఇలాంటి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటా




**విశ్వంభర, హైదరాబాద్ :** రహేమత్ నగర్ డివిజన్లో, కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కోర్డినేటర్, ఇండియన్ ఓవరసిస్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ నుమాన్ మోహమ్మద్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనిలో ఇండ్లపై నుండి పోతున్న హై టెన్షన్ వైర్లను ఆయన పరిశీలించారు. స్థానికులతో కలిసి మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి ఇండ్లపై నుండి ఈ వైర్లు ఉన్నాయని, వాటివళ్ళ ఇప్పటికే అనేకమంది విద్యుత్ షాక్ తో చనిపోవడం జరిగిందని పేర్కొన్నారు.ఎన్నిసార్లు నాయకులకు అధికారులకు తెలిపిన నిర్లక్ష్యం సమాధానం చెబుతున్నారని వాపోయారు.హై టెన్షన్ వైర్ల వల్ల చనిపోయిన కుటుంబాలను నుమాన్ పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హై టెన్షన్ వైర్లను వెంటనే తొలగించే విధంగా అధికారులతో మాట్లాడి వీటిని తొలగించే వరకు విద్యుత్ అధికారులతో పోరాటం చేస్తానన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లపుడు అండగా ఉంటానని ప్రజల సమస్యలపై పోరాడుతానని ఆయన హామీ ఇచ్చారు.

# వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## ఎమ్మెల్యేను సన్మానించిన దివ్యాంగులు

**విశ్వంభర,కేశంపేట:** రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.మండల కేంద్రంలో దివ్యాంగుల పునరావాస కేంద్ర భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం పట్ల శుక్రవారం మండల వికాలాంగుల సంఘం అధ్యక్షుడు మైసయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,,ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని పేర్కొన్నారు.వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి గతంలో తీసుకురావడంతో భవన నిర్మాణనానికి నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.రాబోవు రోజులలో వికాలాంగుల సంక్షేమహానికి ప్రభుత్వం అన్ని విధాల తోడ్పాటు అందిస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు గుడా వీరేశం,ఏపీఎంభగవంతు,సిసిలు నరసింహ ,యాదయ్య,నాయకులు శ్రీధర్రెడ్డి,రావులపెంటయ్య,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎంపీడిఓకు శుభాకాంక్షలు



**విశ్వంభర, రామన్నపేట:**
యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల నూతన ఎంపీడిఓగా ఎ.రాములు నియామకం జరిగింది. శుక్రవారం రోజు నూతన ఎంపీడిఓగా భాద్యతలను చేపట్టిన ఎ.రాములు ను మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు




**విశ్వంభర, కరీంనగర్ :**కరీంనగర్ ఎంపీ హోమ్ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ 55వ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ మైనారిటీ మోర్చా ఆధ్వర్యంలో కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది దీంట్లో ఎండి ముజీబుద్దీన్ బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మొహమ్మద్ బషీరుద్దీన్ , బల్వీర్ సింగ్ ,తాజుద్దీన్ మరియు జిల్లా మైనారిటీ మోర్చా ప్రెసిడెంట్ సమీ పర్వేజ్ పాల్గొన్నారు.

# తెలంగాణ కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా జంపయ్య



**విశ్వంభర,నెల్లికుదురు:** తెలంగాణ కళాకారుల సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన ప్రముఖ సింగర్, నాటక కళాకారుడు పసునూరి జంపయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బయ్యారంలో రాష్ట్ర కమిటీ సమక్షంలో శుక్రవారం కమిటీ ఎన్నుకున్నారు. ఫౌండర్, చైర్మన్ అనవోజు వెంకటేష్,సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు దరువు అంజన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి కిరణ్ ల చేతల మీదుగా నియామక పత్రాలను జంపయ్యకు అందజేశారుఈ సందర్భంగా జంపయ్య మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించినందుకు సంఘం నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. కళాకారుల సమస్యల పరిష్కారానికి నాయకులు,కళాకారుల సహకారంతో కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో కళాకారులురమేష్,సుధాకర్, వెంకట్రావు,బద్రి,పాండురంగ చారి,వీరన్న,యాకయ్య, శ్రీనివాస్,వీరన్న,రమేష్,రామ్మూర్తి,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



**విశ్వంభర, ఆమనగల్లు:**జిల్లా వైద్యమరియుఆరోగ్యశాఖ అధికారి డా వెంకటేశ్వర రావు ఆమనగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసారు, పిఎస్సి సిబ్బంది హాజరు ను పరిశీలించి వైద్య సేవలు, పరిసరాల పరిశుభ్రత గురించి వివిధ సూచనలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని డాక్టర్లను ఆదేశించి వ్యాధుల పై అవగాహన కల్పించాలని, సమయ పాలన పాటించాలని డాక్టర్స్ ను ఆదేశించడం జరిగింది. మరియు అన్ని రికార్డ్స్ రిపోర్ట్%ం% పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో డా మంజులదేవి, డా నాగరాజు డా, మైమున బేగం డా జయ, తిరుపతి రెడ్డి చంద్రశేఖర్, సునీత చంద్రశేఖర్ రెడ్డి,వేణు, నాగేశ్వరి,యేసుమని ఇందిరా ఫార్మసీ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపులు అధికారులు తనిఖీ..



**విశ్వంభర,నెల్లికుదురు:**
మానుకోట జిల్లా నెల్లికుదురు మండలంలో ఇంచార్జ్ జిల్లా వ్యవసాయ అధికారి ఎ. శ్రీనివాస్ రావు,మండల వ్యవసాయ అధికారి షేక్ యస్మీన్ ఆధ్వర్యంలో పలు ఫెర్టిలైజర్ షాపు లను శుక్రవారం తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలను,ఈ పాస్ మెషిన్ లో గల స్టాక్ వివరాలు,స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ సందర్భం గా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఎమ్మార్పీ రేట్ కే డీలర్లు ఎరువుల ను విక్రయించాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అవసరం మేరకే యూరియా ఎరువు ను వాడాలని మోతాదు మించి వాడటం వల్ల భూ సారం దెబ్బతిని,పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం

**విశ్వంభర. మహేశ్వరం :** తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం. స్థానిక ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు ఆమోదం చేసిన సందర్భంగా ముఖ్య మంత్రి. మంత్రుల చిత్రపటాలతో పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించాలని కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పిలుపు మేరకు క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు అవసరమైన ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి తెలంగాణ మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం లోని లోని సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి



పాలాభిషేకం చేస్తున్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకీ ఈశ్వర్ ముదిరాజ్ ఏఎంసి వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, ఆలయ కమిటీ చైర్మన్, అల్లే కుమార్,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, రాజు నాయక్, మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులు,ఎర్ర చంద్రమోహన్,మహేశ్వరం మండలం సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ ,అంధ్యానాయక్ లాజర్, మోహన్ రెడ్డి, రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులని చేయడమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం..

**విశ్వంభర, హనుమకొండ:**కాజీపేట్ ఫాతిమానగర్లోని బాలవికాస భవనంలో మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అదితిగా గౌరవ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరైయ్యారు,ఈ సందర్భంగా అయన మాట్లాడుతు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం అని ప్రభుత్వం మహిళా సాధికారాతకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రెండు కోట్ల నలభై లక్షలు చెక్కును స్వయం ఉపాధిత సంఘాలకు అందజేయ్యడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. యూనియన్ బ్యాంకు వారు ముందుకొచ్చి ఇలాంటి మంచి కార్యక్రమాలకు సహకారాన్నందించినందుకు వారిని అభినదించారు, ప్రజా పాలనలో ప్రతి మహిళా ఒక ఇందిరా గాంధీ లాంటి శక్తివంతమైన మహిళగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పై గారు, స్థానిక కార్పొరేటర్లు మానసరాంప్రసాద్,సర్తాజ్ బేగం ,విజయశ్రీ రజలి మరియు యూనియన్ బ్యాంకు అధికారులు, మెప్మా అధికారులు,




మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ టీబీ, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రులను సందర్శించిన జిల్లా కలెక్టర్

**విశ్వంభర, హనుమకొండ:**హనుమకొండ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబీ వ్యాధికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉన్న ప్రజలకు నిర్వహిస్తున్నటువంటి పరీక్షలలో భాగంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎక్స్ రే పరీక్షల తీరును అలాగే ఇంకా ఎక్కువ మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ టీబీ హాస్పిటల్ ను సందర్శించారు. ఆసుపత్రిలో ప్రతిరోజు ఎన్ని ఎక్స్ రే లు తీస్తున్నారు, ఇంకా ఎక్కువ చేయడానికి అవకాశం ఉందా, ఇప్పటివరకు ఎన్ని ఎక్స్ రే లు తీశారని అని జిల్లా కలెక్టర్ ప్రశ్నించగా ప్రస్తుతం 30 నుంచి 40 వరకూ తీస్తున్నామని, ఇప్పటివరకు 220 తీశామని 90 నుండి 100 వరకు తీసే అవకాశం ఉందని కానీ ఒక్కరే రేడియోగ్రాఫర్ అందుబాటులో ఉన్నారని టీబీ ఆస్పత్రి



సూపరింటెండెంట్ తెలుపగా,పీహెచ్సీలలో ఎక్కడైనా రేడియోగ్రాఫర్ ఉన్నట్లయితే టీబీ ఆసుపత్రికి డిప్యూటీ చేయాలని డిఎంహెచ్ఓని ఆదేశించారు. ఆసుపత్రిలోని ఓపి విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.అనంతరం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఉన్న డయాగ్నొస్టిక్ విభాగాన్ని సందర్శించి అక్కడ ఉన్న ఎక్స్ రే మిషను ,అలాగే రోజువారి సామర్థ్యాన్ని ,అందుబాటులో ఉన్న టెక్నీషియన్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం టీబీ చికిత్స పొందుతున్నటువంటి వ్యాధిగ్రస్తులందరికీ ముందుగా ఒక నెల పోషకాహార కిట్ అందించాలని , మిగతా చికిత్స కాలంలో కూడా వారికి పోషకాహార కిట్ అందించే దిశగా ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఏ అప్పయ్య ,టీబీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీత, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు ,టీహబ్ మేనేజర్ కౌముది, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం పట్ల హర్షం

## డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం

**విశ్వంభర, సూర్యాపేట:**బీసీలకు 42శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ఉండ్రుగొండ గిరిదుర్గం చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నిరూపితమైందన్నారు.గతంలో ఎన్నడు లేని విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు.బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, నిమ్మల శ్రీనివాస్, తండు శ్రీనివాస్ గౌడ్, జ్యోతి కరుణాకర్, నేరెళ్ల మధు ఫారూఖ్, పిల్లల రమేష్ నాయుడు, యాట ఉపేందర్, యాట వెంకన్న,శ్రీధర్,ధర్మ పాల్గొన్నారు.




# పార్టీలకు అతీతంగా కాలనీల అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తున్నాం

**విశ్వంభర, హనుమకొండ:**
ప్రజా పాలనలో భాగంగా గెలిచిన నాటి నుంచి ప్రతి రోజు రెండు డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం రోజున 4 వ డివిజన్ లోని జ్యోతి బసు నగర్ లో రూ.25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును మరియు అక్షర కాలనీలో కాలనీ నుంచి ప్రధాన రోడ్డు వరకు రూ.49.90 లతో రోడ్డు నూతన సీసీ రోడ్డు పనులను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రారంభించిన రోడ్డులో పర్యటిస్తూ ప్రజలతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మీడియాతో మాట్లాడుతూ.ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారమే లక్ష్యం ప్రభుత్వం మేము పనిచేస్తున్నాం.జీడబ్ల్యూఎంసీ, కుడా సహకారంతో అన్ని కాలనీల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.శంకుస్థాపన చేసిన అనతికాలంలో పనులు ప్రారంభం చేసేలా చిత్త శుద్ధితో పనిచేస్తున్నాం.కేవలం గడిచిన 18 నెలల్లో ఒక్క 4 వ డివిజన్ లలో 4.50 కోట్లు కేటాయించినం.విషయ పరిజ్ఞానం లేని వాళ్ళు అక్కడక్కడ మాట్లాడుతున్నారు.అన్ని డివిజన్ లలో మాపై నమ్మకంతో ఓటు వేశారు అభివృద్ధి లో పార్టీలకు అతీతంగా అందరూ భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నిధులను మంజూరు చేయడం జరిగింది.ఆదారాలతో అన్ని మీడియా ముందు ఉంచుతా.గతంలో ఉన్న కాంగ్రెస్



కార్పొరేటర్లకు పార్టీని చూసి నిధులు కేటాయించలేదు.మేము ప్రజల అభివృద్ధి ముఖ్యమని బీజేపీ,బి ఆర్ ఎస్ కార్పొరేటర్ల వార్డులలో సమాన నిధులు కేటాయించినం. కార్పొరేషన్ సమావేశంలో ప్రజల సమస్యలపై పోరాడకుండా రాజకీయ ప్రయోజనాల కోసం కొద్దిమంది మాత్రమే కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

www.vishwambhara.com
తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా...

# ఇక్కడ కూడా సిండికేట్ ఏర్పాటైంది

### : యాంకర్ ఉదయభాను ఆవేదన!

సినీ పరిశ్రమలో అవకాశాలు లేక చాలాకాలంగా కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ప్రముఖ వ్యాఖ్యాత ఉదయభాను మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. టాలీవుడ్‌లో ప్రముఖ వ్యాఖ్యాతగా వెలుగొందిన ఉదయభాను అకస్మాత్తుగా తెరపై కనుమరుగయ్యారు.

పరిశ్రమలో అవకాశాలు కరువవడంతో గత ఏడాది ఓ సభలో ఉదయభాను భావోద్వేగానికి గురయింది. టీవీలో కనిపించి ఐదేళ్లు అయిందని, అయినా అలుపెరగని ప్రయత్నాలు చేయడం వల్లనే ఇంకా నిలబడ్డానని చెప్పుకొచ్చింది. ఎన్ని కుట్రలు చేసినా ప్రజల మనసులో నుంచి తనను తుడిపేయలేరని వ్యాఖ్యానించింది. ఇప్పుడు మరోమారు అంతకు మించిన వ్యాఖ్యలనే ఉదయభాను చేసింది. తాజాగా, సుహాస్ హీరోగా నటించిన 'ఓ భామ అయ్యో రామ' సినిమా ప్రీరిలీజ్ వేడుకకు వ్యాఖ్యాతగా ఉదయభాను వ్యవహరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దర్శకుడు విజయ్ కనకమేడల.. వ్యాఖ్యాత ఉదయభానును చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ చాలా రోజుల తర్వాత ఉదయభాను మళ్లీ కార్యక్రమాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు.దీనికి ఉదయభాను స్పందిస్తూ ఇదొక్కటే చేశానని, మళ్లీ చేస్తానన్న నమ్మకం లేదని పేర్కొంది. రేపు కార్యక్రమం ఉంటుంది. చేయాలనుకుంటాం, కానీ ఆరోజు వచ్చాక కార్యక్రమం మన చేతిలో ఉండదని, అంత పెద్ద సిండికేట్ ఎదిగిందంటూ కీలక వ్యాఖ్యలు చేసింది. సుహాస్ మా బంగారం కాబట్టి ఈ కార్యక్రమం చేయగలిగానని చెప్పారు. ఉదయభాను చేసిన ఈ సంచలన వ్యాఖ్యల వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఉదయభాను వ్యాఖ్యలపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తూ వ్యాఖ్యలు చేస్తున్నారు. సిండికేట్ అయి తనను తొక్కివేస్తున్నారన్నట్లుగా వ్యాఖ్యలు చేయడం పరిశ్రమలో చర్చనీయాంశమైంది.



# మా సినిమాకు ప్రభుత్వ తోడ్పాటు అవసరంలేదు

### : ఆర్.నారాయణమూర్తి



పీపుల్స్ స్టార్ ఆర్. నారాయణమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. వివిధ సినిమాలకు ప్రభుత్వ రాయితీలు కావాలంటూ నిర్మాణ సంస్థలు విజ్ఞప్తులు చేస్తున్న ఈ తరుణంలో, తన సినిమాకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అవసరం లేదంటూ ఆర్. నారాయణమూర్తి సంచలన వ్యాఖ్యలు చేశారు.స్వీయ దర్శకత్వంలో ఆర్. నారాయణమూర్తి నటించిన 'యూనివర్సిటీ పేపర్ లీక్' మూవీ వచ్చే నెల 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రసాద్ థియేటర్లో పలువురు ప్రజా ప్రతినిధులు, సాహితీవేత్తలు, కవులు, కళాకారులు ఈ మూవీని వీక్షించారు. నారాయణమూర్తికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం నుంచి రాయితీలు వద్దని, సినిమాను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. అద్దంకి దయాకర్ తాను ప్రభుత్వంతో మాట్లాడి 'యూనివర్సిటీ పేపర్ లీక్' సినిమాకి టాక్స్ లేకుండా చేస్తానన్నారని, అలాగే తమ శ్రేయోభిలాషి, ప్రముఖ కవి అందెశ్రీ కూడా ఈ సినిమాకి టాక్స్ రాయితీ ఇప్పించాల్సిందిగా దయాకర్ ను కోరారని, ఇందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.అయితే, తన సినిమాకు ట్యాక్స్ ఫ్రీ అవసరం లేదని నారాయణమూర్తి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుంచి తనకు ఏ సహకారం అవసరం లేదని, అయితే వారి నుంచి తాను కోరుకునేది ఈ సినిమాను ప్రమోట్ చేయడమేనన్నారు. సినిమా జనాల్లోకి వెళ్లేలా చేస్తే, ఏ మాత్రం సినిమా బాగున్నా జనానికి కనెక్ట్ అయి సక్సెస్ అవుతుందని అన్నారు.




# 'మహావతార్' విజువల్ వండర్‌లా ట్రైలర్

హొంబాలే ఫిలిమ్స్ సమర్పణలో క్లీమ్ ప్రొడక్షన్స్ 'మహావతార్ నరసింహ' విజువల్ వండర్, శక్తివంతమైన కథనంతో ఒక ప్రత్యేకమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మహావతార్ నరసింహ ట్రైలర్ రిలీజ్ అయ్యింది. ట్రైలర్ అత్యద్భుతంగా వుంది. హిరణ్యకశిపుడు బ్రహ్మ దేవుడి వరం కోసం ఘోర తపస్సు చేసే సీక్వెన్స్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం కట్టిపడేసింది. విష్ణువుపై భక్తితో ప్రహ్లాదుడు, తన నాస్తిక తండ్రి హిరణ్యకశిపుడి నుండి వ్యతిరేకతను ఎదుర్కొంటాడు. ప్రహ్లాదుడిని రక్షించడానికి దిగివచ్చిన విష్ణువు అవతారమైన మహావతార్ నరసింహుడి రాకతో ట్రైలర్ గూస్ బంప్స్ తెప్పించింది. ఎపిక్ విజువల్స్, అద్భుతమైన నేపథ్య సంగీతంతో ఈ ట్రైలర్ విజువల్ వండర్‌లా వుంది. సినిమా నెక్స్ లెవెల్ కి చేరుకుంది. భారతీయ చరిత్ర నుండి ఈ ఐకానిక్ కథను ఇంత అద్భుతంగా చూపడం ఇంతవరకు చూడలేదు.ఈ సందర్భంగా నిర్మాత శిల్పా ధావన్ మాట్లాడుతూ.. "శ్రీ నరసింహ, శ్రీ వరాహుల ఇతిహాస కథను ఆవిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాము. ప్రతి ఫ్రేమ్, ప్రతి క్షణం, ప్రతి హార్ట్ బీట్ ఈ గొప్ప కథకు ప్రాణం పోసింది. నర్సింహ గర్జన వస్తోంది"అని అన్నారు. దర్శకుడు అశ్విన్ కుమార్ మాట్లాడుతూ "మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ మొట్టమొదటి యానిమేటెడ్ ఫీచర్ ట్రైలర్‌ను ఆయన కృపతో ఆవిష్కరించారు. ఆధ్యాత్మిక ప్రయాణం ప్రారంభమైంది"అని తెలిపారు. మహావతార్ నరసింహకు అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించారు. క్లీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హొంబలే ఫిలమ్స్ సమర్పణలో శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్ చైతన్య దేశాయ్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం 3డి లో ఐదు భారతీయ భాషలలో 2025 జూలై 25న విడుదలవుతోంది.

# డెకాయిట్ కథలో ఇద్దరూ హీరోలే

### : అడివి శేష్

తెలుగు సినీ ఇండస్ట్రీలో కథల ఎంపికలో, పాత్రల ఎంపికలో డిఫరెంట్ గా ఆలోచించే అతితక్కువ మంది నటులలో అడివి శేష్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. 'క్షణం', 'గూఢచారి', 'మేజర్' వంటి సినిమాలతో మంచి హిట్స్ అందుకున్న శేష్.. కేవలం నటుడిగానే కాదు, రచయితగా కూడా తన ప్రతిభను నిరూపించుకున్నాడు. ఇప్పుడు అతను నటించిన 'డెకాయిట్' అనే సినిమా కోసం ఓ వర్గం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా మల్టీ లాంగ్వేజ్ ప్రాజెక్టుగా రూపొందుతోంది. తెలుగుతో పాటు హిందీ భాషల్లోనూ రూపొందుతున్న ఈ సినిమాకు షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్నాడు. గతంలో 'క్షణం', 'గూఢచారి' సినిమాల్లో సినిమాటోగ్రాఫర్‌గా పని చేసిన షానియల్.. ఈ సినిమాతో దర్శకుడిగా మారాడు. శేష్ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో అడవి శేష్ మాట్లాడుతూ, "డాకాయిట్ అనే సినిమా రెండు ప్రధాన పాత్రల చుట్టూ తిరుగుతుంది. ఇందులో నేను మాత్రమే కాకుండా మృణాల్ పాత్ర కూడా కథకు అంతే కీలకం. ఇది ప్రేమ కథే అయినా, రెగ్యులర్ ప్రేమ కథ కాదు. ఇందులో భావోద్వేగాలకు ఎక్కువ స్కోప్ ఉంటుంది. అందుకే ఇద్దరి పాత్రలు కూడా బలంగా ఉండాలి. ఈ కథలో నేను ఒక్కడినే లీడ్ అనే భావన నాకు ఎప్పుడూ లేదు. కథ బలంగా ఉండాలంటే ఈగోని పక్కన పెట్టాలి" అన్నారు. అలాగే మృణాల్ గురించి కూడా శేష్ ఆసక్తికరంగా వ్యాఖ్యానించాడు. "మేమిద్దరం ఇండస్ట్రీకి ఔట్‌సైడర్స్. పైగా స్క్రిప్ట్ కోసం ఎంత కష్టమైనా చేయగలమనే ఆత్మవిశ్వాసం మమ్మల్ని కలిపింది. ఆమె పాత్రను రాసిన రైటర్‌గా కూడా నేను చెప్పగలుగుతున్నాను, ఈ కథకు ఆమె కీలకం. మేమిద్దరం కలిసి పనిచేస్తున్నప్పుడు ఓ సహజమైన అనుబంధం కనిపిస్తుంది. అందుకే 'డెకాయిట్' ఇద్దరి హీరోల సినిమా అనిపిస్తోంది" అన్నారు. ఇటీవల సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, మేకింగ్ స్టిల్స్ చూసినవారు సినిమాలో శేష్ యాక్షన్, మృణాల్ ఎమోషనల్ స్ట్రాంగ్ గా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. డెకాయిట్ గెటప్‌లో శేష్ స్టైల్, మృణాల్ గెటప్‌కి వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్ చూసిన తరువాత వీరి కాంబినేషన్‌పై ఆసక్తి మరింత పెరిగింది. ఈ సినిమా కథ, టేకింగ్, పాత్రల ప్రాధాన్యం అన్నిటినీ దృష్టిలో పెట్టుకుంటే.. డెకాయిట్ సినిమా ఒక మల్టీ లెవల్డ్ ఎమోషనల్ యాక్షన్ లవ్ స్టోరీగా ఉండబోతుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.





# పెళ్లి చేసుకోవాలని లేదు

కమల్ హాసన్ కూతురుగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన శృతి హాసన్ తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. కెరీర్ సాఫీగా సాగుతున్న సమయంలోనే శృతి హాసన్ ప్రేమ వైపు అడుగులు వేసింది. లండన్‌కి చెందిన నటుడు మైఖేల్ కోర్సెల్‌లో చాలా కాలం ప్రేమలో ఉంది. కానీ ఇద్దరి మధ్య కొన్ని విషయాల్లో వివాదాలు తలెత్తడంతో విడి పోయారు. ఇండియాకు పలు సార్లు మైఖేల్ ను తీసుకు వచ్చిన శృతి హాసన్, అతడిని తన తండ్రి కమల్ హాసన్‌కి కూడా పరిచయం చేసింది. ఇద్దరూ కలిసి జీవితం పంచుకోవడం సాధ్యం కాదని భావించి విడి పోయారు. ప్రేమ విషయంలో శృతి హాసన్ చాలా బోల్డ్‌గా ఉంటుంది. తన ప్రేమ విషయాన్ని ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా చెబుతూనే ఉంది. మైఖేల్ తో బ్రేకప్ తర్వాత శంతను హజారికాతో ప్రేమలో పడిన శృతి హాసన్ పెళ్లి వరకు వెళ్లాలి అనుకుంది. 2020లో మొదలైన వీరి ప్రేమ వ్యవహారం 2024 వరకు కొనసాగింది. కొన్ని కారణాల వల్ల ఇద్దరూ విడిపోయారు. దాదాపు మూడు సంవత్సరాల పాటు సహజీవనం సాగించిన వీరిద్దరు పెళ్లి చేసుకోవాలని అనుకున్నా కూడా సాధ్యం కాలేదు. అందుకే ప్రేమ, పెళ్లి విషయంలో శృతి హాసన్ చాలా అసహనంగా ఉన్నట్లు తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు చూస్తే అర్థం అవుతుంది. ఇటీవల ఒక చిట్ చాట్‌లో శృతి హాసన్ మాట్లాడుతూ వివాహం చేసుకోవాలంటే ఇరువురిలోనూ నిబద్ధత, విధేయతలు ఉండాలి. కానీ ఒకరిలో మాత్రం అది ఉంటే కలిసి జీవితం ముందుకు సాగడం కష్టం అవుతుందని అంది. ప్రస్తుతం తాను ఒంటరి జీవితంలో ఉన్నాను, ఒంటరితనం నాకు కొత్తేం కాదు, నా జీవితంలో ఎక్కువ సంవత్సరాలు ఒంటరిగానే ఉన్నాను. జీవితంలో చాలా విషయాలను ఒంటరిగా ఉన్నప్పుడు మాత్రమే నేర్చుకున్నాను. కనుక ఒంటరితనం ను ఇబ్బందిగా ఫీల్ కాను అంది. అంతే కాకుండా ఒంటరిగా ఉండటం అనేది తప్పేం కాదని కూడా శృతి హాసన్ చెప్పుకొచ్చింది.

# విశాఖలో అల్లు అర్జున్ మల్టీప్లెక్స్!

అల్లు అర్జున్ బ్రాండ్ అన్ని వైపులా విస్తరిస్తోంది. ఏసియన్ సినిమాస్ తో కలిసి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ (AAA) హైదరాబాద్ సత్యం థియేటర్ స్థానంలో AAA మల్టీప్లెక్స్ ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మల్టీప్లెక్స్ ని అత్యంత వేగంగా నిర్మించి సినీప్రియులకు అంకితమిచ్చారు. ఎస్.ఆర్. నగర్, అమీర్ పేట్ నడిబొడ్డున స్టూడెంట్స్, స్థానికులకు ఇది హాట్ స్పాట్ గా వెలుగొందుతోంది. ఏఏఏ సినిమాస్ తొలి వెంచర్ ఇప్పటికే గ్రాండ్ సక్సెసైంది.

ఇంతలోనే పలు నగరాలకు ఏఏఏ సినిమాస్ ని విస్తరించాలని ఏషియన్ నారంగ్, అల్లు అర్జున్, అల్లు అరవింద్ బృందం ప్లాన్ చేస్తున్నట్టు కథనాలొచ్చాయి. ఇప్పుడు బీచ్ సొగసుల విశాఖ నగరంలో AAA మల్టీప్లెక్స్ నిర్మాణం మొదలైంది. ఇంతకుముందే అల్లు అరవింద్- ఏషియన్ నారంగ్ మల్టీప్లెక్స్ నిర్మాణ పనులను ప్రారంభించినట్టు కథనాలొస్తున్నాయి.ఇరు తెలుగు రాష్ట్రాల్లో అత్యంత సుందరమైన బీచ్ సిటీగా విశాఖపట్నం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఇప్పుడు హైదరాబాద్ తలదన్నేలా జేజమ్మ లాంటి ప్రాజక్టులు ఇక్కడ శరవేగంగా నిర్మాణంలో ఉన్నాయి. హైదరాబాద్ లో ఉన్న అన్ని బ్రాండెడ్ స్టార్ హొటల్స్, మాల్స్, మల్టీప్లెక్సులకు సంబంధించిన శాఖలు ఇక్కడ వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ప్రతిష్ఠాత్మక ఇనార్బిట్ మాల్ కూడా అత్యంత భారీగా విశాఖ నగరం నడిబొడ్డును నిర్మితమవుతోంది. ఈ మాల్ లోనే ఇప్పుడు AAA సినిమాస్ ని కూడా ప్రారంభించేందుకు నారంగ్- అల్లు బృందాలు తహతహలాడుతున్నాయి.



Edited, Published & Owned by KACHAM SATYANARAYANA. Printed at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS, #3-63, THANEDHARPALLE, GHANPUR STATION MANDAL, THANEDHARPALLE, WARANGAL, TELANGANA - 506143. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | RNI No: TGTEL/25/A1676, Email: vishwam hara.daily@gmail.com